RNI TELTEL2024/89323

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

స్విగ్గీ డెలివరీతో రూ.53 లక్షల సంపాదన

6

నిజామాబాద్ | సెప్టెంబర్ 21 సోమవారం 2026 | సంపుటి : 3 | సంచిక : 227 | పేజీలు : 8 | వెల రూ. 6.00/- | ఎడిటర్ : రాచమల్లు మాధవి

Nizamabad | MONDAY SEPTEMBER 21 2026 | VOL:3 | ISSUE: 227 | PAGES:8 | Rs. 6:00 | EDITOR: Rachamallu Madhavi

# దళిత, గిరిజనులకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్‌దే : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

### దళితుల భూమి ఒక్క అంగుళం తీసుకోం

### ఆ భూములకు సంపూర్ణ రక్షణ కల్పిస్తాం

### విషప్రచారాన్ని నమ్మొద్దు



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 :**

దళిత, గిరిజనుల భూములను లాక్కోవడం ప్రజా ప్రభుత్వ విధానం కాదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. దళితులకు సంబంధించిన అంగుళం భూమిని కూడా ప్రభుత్వం తీసుకోబోదని భరోసా ఇచ్చారు. దళితుల భూములకు ప్రజా ప్రభుత్వం సంపూర్ణ రక్షణ కల్పిస్తోందని తెలిపారు. ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి ఆదివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయం, పేదల సంక్షేమం, అణగారిన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని పునరుద్ఘాటించారు. పేదలు, దళితులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ ఎన్నో చారిత్రాత్మక మైన నిర్ణయాలను తీసుకుందని గుర్తు చేశారు. భూ సంస్కరణలు, భూ పంపిణీ వంటి కార్యక్రమాల ద్వారా భూమిలేని దళితులకు భూములిచ్చి ఆ భూమిపై హక్కులు కల్పించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలకు ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వ హయాంలో దళితులకు సుమారు 25 లక్షల ఎకరాల భూపంపిణీ, సుమారు రెండు లక్షల ఎకరాల పోడు భూములపై గిరిజనులకు హక్కులు కల్పించిన ఘనత కూడా కాంగ్రెస్‌దేనని తెలిపారు. (మిగతా 2వ పేజీలో..)

## పాలమూరును దోచుకొని కేసీఆర్, కేటీఆర్ ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

### రైతుల గోసకు కేసీఆర్ కారణం

### అసెంబ్లీలో ప్రాజెక్ట్ ల నిర్మాణం గురించి అడుగుతామనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు


### కేటీఆర్ తండ్రి చాటు బిడ్డ అని ఎద్దేవా

### 7, 8 నెలల్లో కరివేన రిజర్వాయర్‌ను నీటితో నింపుతాం : బహిరంగ సభలో హామీ

### వచ్చే ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని 50 వేల మెజారిటీతో గెలిపించాలని పిలుపు

**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 20**

గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్, ఆయన కుమారుడు కేటీఆర్ లు తెలంగాణ సంపదను దోచుకొని ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని, పాలమూరు ప్రాజెక్టులను నిర్వీర్యం (మిగతా 7వ పేజీలో..)



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నేటి నుంచే అలాట్మెంట్ ఆర్డర్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 20**

తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ లబ్ధిదారులకు నేటి(సోమవారం) నుంచి అలాట్మెంట్ ఉత్తర్వులు జారీ చేయనుంది. తెలంగాణ (మిగతా 2వ పేజీలో..)



## మాస్కోపై డ్రోన్ల వర్షం కురిపించిన ఉక్రెయిన్ ... దాడుల మధ్యే ముగిసిన రష్యా ఎన్నికలు

మాస్కో : రష్యా పార్లమెంటరీ ఎన్నికల చివరి రోజున రాజధాని మాస్కో, దాని పరిసర ప్రాంతాలపై ఉక్రెయిన్ తన చరిత్రలోనే అత్యంత భారీ డ్రోన్ దాడులకు పాల్పడింది. రష్యా వ్యాప్తంగా 1,000కి పైగా డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇద్దరు మరణించగా, మాస్కోలోని ప్రధాన చమురు రిఫైనరీ తీవ్రంగా దెబ్బతింది. రష్యా ఎన్నికలను భగ్నం చేసేందుకు పక్కా ప్రణాళికతోనే ఉక్రెయిన్ ఈ దాడికి ఒడిగట్టిందని, అయితే శత్రువుల యత్నాలు ఫలించలేదని మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ పేర్కొన్నారు. రష్యాకు బిలియన్ల కొద్దీ డాలర్ల ఆదాయాన్ని తెచ్చిపెడుతున్న ఆస్తులపైనే తమ సుదూర శ్రేణి దాడులు జరిగాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ ప్రకటించారు. (మిగతా 2వ పేజీలో..)





## కోదాడలో త్వరలో టాస్క్ కేంద్రం

### కోదాడలో మెగా జాబ్‌మేళా ప్రారంభం

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

### 350 కంపెనీల ద్వారా 5,725 మంది అభ్యర్థుల ఎంపిక

### దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉద్యోగం వచ్చే వరకు అండగా ఉంటాం: మంత్రి ఉత్తమ్

**కోదాడ, సెప్టెంబర్ 20 :**

కోదాడలో త్వరలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్‘టాస్క్’ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్టు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. సూర్యాపేట జిల్లా కోదాడలో శనివారం నిర్వహించిన భారీ మెగా జాబ్‌మేళాను ఆయన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు.



ఎంపికైన అభ్యర్థులకు మంత్రులు ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. స్థానిక యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ ఇచ్చి, మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఈ కేంద్రం లక్ష్యమని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పనకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. జాబ్‌మేళాలో పాల్గొన్న 350కి పైగా కంపెనీలు (మిగతా 2వ పేజీలో..)

## తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనలో ఫామ్‌హౌస్‌ల సంస్కృతి విపరీతంగా పెరిగింది : కాంగ్రెస్ నాయకులు

### అజీజ్‌నగర్ అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు

### కేటీఆర్ లీజు డ్రామాలు, బినామీ ఆస్తుల బాగోతం

### కాంగ్రెస్ క్షేత్రస్థాయి పర్యటనలు..రాజకీయ ఉద్రిక్తతలు

**మొయినాబాద్, సెప్టెంబర్ 20 :**

తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనలో ఫామ్‌హౌస్‌ల సంస్కృతి విపరీతంగా పెరిగిపోయిందని, అజీజ్‌నగర్‌లోని పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో అనేక అక్రమాలు, (మిగతా 2వ పేజీలో..)



## నేను బహుజనుల బాణాన్ని, యువకుల యుద్ధ నినాదాన్ని : కల్వకుంట్ల కవిత

### బహుజన రాజ్యం రావాలంటే కాంగ్రెస్ ను గద్దె దించాల్సిందే

### ప్రజలు నన్ను ఆశీర్వదిస్తే రేవంత్ రెడ్డి, కేసీఆర్, మోడీతో పోరాడుతా

### ఈ ముఖ్యమంత్రి బలవంతుడినని దురహంకారంతో వీర్రవీగుతున్నాడు

### తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

**కొడంగల్, సెప్టెంబర్ 20 :**

“నేను బహుజనుల బాణాన్ని.. యువజనుల యుద్ధ నినాదాన్ని,. అంబేడ్కర్ వాదాన్ని. పూలే గారి ఆత్మగౌరవ నినాదాన్ని.. సావిత్రి భాయ్ పూలే ఆశయాలను నింపుకొని నిటారుగా నిలబడి మగమహారాజులకు ఛాలెంజ్ విసురుతున్న వీరవనితను నేను” అని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు.



తనను బీఆర్ఎస్ వదిలిన బాణమని కొంతమంది, కాంగ్రెస్ బాణం అంటూ మరికొంతమంది చేస్తున్న విమర్శలకు కొడంగల్ వేదికగా గట్టి కౌంటర్ ఇచ్చారు. కొడంగల్ నియోజకవర్గం కోస్గీలో (మిగతా 2వ పేజీలో..)

జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

## మాస్కోపై డ్రోన్ల వర్షం కురిపించిన ఉక్రెయిన్ ... దాడుల మధ్యే ముగిసిన రష్యా ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

రష్యాలోనే అతిపెద్ద చమురు శుద్ధి కర్మాగారాలే లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు ఉక్రెయిన్ ఆర్మీ ధృవీకరించింది. మాస్కో రీజియన్ గవర్నర్ ఆండ్రీ వోరోబ్యోవ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ దాడిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. ముగ్గురు పిల్లలు సహా 20 మంది గాయపడ్డారు. అనేక డ్రోన్లను కూల్చివేసినప్పటికీ, కొన్ని డ్రోన్లు రిఫైనరీని, నివాస భవనాన్ని తాకాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడి మరోవైపు ఉక్రెయిన్‌పై రష్యా కూడా వైమానిక దాడులను కొనసాగించింది. కైవ్‌పై జరిగిన దాడిలో ముగ్గురు పిల్లలు సహా నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఈ ఒక్క వారంలోనే రష్యా 2,000కు పైగా డ్రోన్లు, 1,700 బాంబులు, 19 మిస్సైళ్లతో ఉక్రెయిన్‌పై విరుచుకుపడినట్టు సమాచారం. రష్యా 2022లో ఉక్రెయిన్‌పై పూర్తిస్థాయి యుద్ధం ప్రారంభించిన తర్వాత జరుగుతున్న మొదటి పార్లమెంటరీ ఎన్నికలు మొన్నటి నుంచి ప్రారంభమై ఇవాళ్టితో ముగిశాయి. పుతిన్ నేతృత్వంలోని యునైటెడ్ రష్యా పార్టీనే ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తుందని అంచనాలు ఉన్నాయి. కాగా, రష్యా పార్లమెంట్ దిగువ సభ అయిన 'స్టేట్ డ్యూమా' లోని 450 సీట్లకు సంబంధించి ఈ ఎన్నికలు జరిగాయి. దీనివల్ల పార్లమెంటులో పార్టీల బలాబలాలు మాత్రమే మారతాయి గానీ, అధ్యక్షుడి పదవి మారదు. రష్యా రాజ్యాంగం ప్రకారం అత్యున్నత అధికారాలన్నీ అధ్యక్షుడి (పుతిన్) చేతిలోనే ఉంటాయి. ఒకవేళ పార్లమెంటులో అధికార 'యునైటెడ్ రష్యా' పార్టీకి మెజారిటీ తగ్గినా, పుతిన్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతారు. పార్లమెంటును రద్దు చేసే అధికారం కూడా అధ్యక్షుడికే ఉంటుంది. వ్లాదిమిర్ పుతిన్ చివరిసారిగా 2024 మార్చిలో జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించారు. ఆయన పదవీకాలం 2030 వరకూ ఉంటుంది.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నేటి నుంచే అలాట్మెంట్ ఆర్డర్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహాల కేటాయింపుల్లో.. లక్కీ డ్రా ద్వారా ఎంపికైన వారికి ప్రభుత్వం రేపటి నుంచి అలాట్‌మెంట్ ఉత్వర్వులు జరీ చేయనుంది. ఈ ఆర్డర్ లెటర్లను ఎంపికైన వారి మొబైల్ నెంబర్‌కు వాట్సాప్ లేదా ఎస్ఎమ్ఎస్ ద్వారా పంపుతారు. లేదా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో కూడా ఈ వివరాలు అందుబాటులో ఉండనున్నాయి.

శంకుస్థాపన చేయనున్న మంత్రి పొంగులేటి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాయదుర్గంలో ఇందిరమ్మ ఇళ్ల టవర్స్ నిర్మాణానికి రేపు(సోమవారం) శంకుస్థాపన చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని టీజీహెచ్‌బీ పరిధిలోని 2.85 ఎకరాల స్థలంలో ఈ టవర్స్‌ను నిర్మించనున్నారు. ఈ మేరకు మొత్తం 480 ఫ్లాట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు.

## తెలంగాణలో గత బీఆర్ఎస్ పాలనలో ఫామ్‌హౌస్‌ల సంస్కృతి విపరీతంగా పెరిగింది : కాంగ్రెస్ నాయకులు

(మొదటి పేజీ తరువాయి)

రేవ్ పార్టీలు జరిగాయని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 'ఫామ్‌హౌస్ ఫైల్స్' నడుస్తున్నాయని, రంగనాయక సాగర్ నుంచి మొదలుపెట్టి ఎర్రవెల్లి, జన్వాడ, అజీజ్‌నగర్ వరకు ఉన్న ఫామ్‌హౌస్‌ల బాగోతాలను ప్రజల ముందుంచుతున్నామని తెలిపారు. ఆదివారం కాంగ్రెస్ నేతలు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లో పర్యటించి, ఫామ్‌హౌస్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అజీజ్‌నగర్‌లోని ఆ ఫామ్‌హౌస్ అసైన్డ్ భూమి అని, 111 జీఓ పరిధిలో ఉన్న ఆ భూమిలో ఫామ్‌హౌస్ కట్టుకునే అధికారం రోహిత్ రెడ్డికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. కేటీఆర్ తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరోజు ఆగర్భ శ్రీమంతులం అంటారని, మరొక రోజు తమకు హైదరాబాద్‌లో ఇల్లు కూడా లేదని డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. కేటీఆర్.. సత్యం రామలింగరాజు కంపెనీ భూముల్లో ఫామ్‌హౌస్ కట్టుకున్నారని, నార్సింగిలో ఉంటున్నానని చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫామ్‌హౌస్‌లో ఈగల్ ఫోర్స్ దాడులు చేసి ఏం జరిగిందో అందరికీ తెలుసని, అమెరికాలో చదువుకుని వచ్చి కేటీఆర్ తెలంగాణలో నేర్పిన సంప్రదాయం ఇదేనా అని ప్రశ్నించారు. ఈ ఏడాది మార్చిలో పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో పోలీసులు జరిపిన తనిఖీల్లో డ్రగ్స్ వ్యవహారం బట్టబయలైందని తెలిపారు. అక్కడ పోలీసులు తనిఖీలు నిర్వహించిన సమయంలో డ్రగ్స్ తాగినట్టు తేలిందని, పైలట్ రోహిత్ రెడ్డి తమ్ముడు రితేష్ రెడ్డి అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాకు చెందిన కేదార్ అనే వ్యక్తికి రూ.25 లక్షలు చెల్లించారని ఆరోపించారు. ఆ తర్వాత ఆ కేదార్ 2025లో దుబాయ్‌లో డ్రగ్ ఓవర్ డోస్‌తో మరణించాడని తెలిపారు. నార్త్ ఇండియాకు చెందిన ఆ వ్యక్తులతో వారికి ఉన్న సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఫామ్‌హౌస్‌లను డ్రగ్స్, రేవ్ పార్టీలకు అడ్డాలుగా మార్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ తన ఫామ్‌హౌస్‌ను ప్రదీప్ రెడ్డి పేరు మీద రాయించి, ఆ భూములను తన భార్య, అత్త కుటుంబ సభ్యుల పేర్ల మీద మార్చుకున్నారని ఆరోపించారు. ఫామ్‌హౌస్ దందాల అసలు బాగోతం తెలంగాణ ప్రజలకు తెలియాలనే తాము క్షేత్రస్థాయి పర్యటనలకు వచ్చామని స్పష్టం చేశారు. ప్రజాధనాన్ని దోచుకుని ఫామ్‌హౌస్‌ల పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరించిన బీఆర్ఎస్ నాయకుల అసలు బండారం త్వరలోనే ప్రజల ముందు పూర్తిగా బయటపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

**మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ వద్ద పోలీసుల బందోబస్తు**

షాబాద్ మండలం మద్దూర్ గ్రామ శివారులోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఫామ్‌హౌస్ వద్ద పోలీసులు ఆదివారం భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు అక్కడికి వస్తారన్న సమాచారంతో ఇన్‌స్పెక్టర్ లక్ష్మి ఆధ్వర్యంలో పోలీసులు ఫామ్‌హౌస్ వద్ద భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలీసులు అక్కడే విధులు నిర్వహించారు. అయితే ఈ సమయంలో కాంగ్రెస్ నేతలు ఎవరూ అక్కడికి రాకపోవడంతో పోలీసులు తిరిగి షాబాద్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లారు.

# కోదాడలో త్వరలో టాస్క్ కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు 5,725 మంది అభ్యర్థులను ప్రాథమికంగా ఎంపిక చేయడం గొప్ప విషయమని చెప్పారు. ఈ భారీ కార్యక్రమం విజయవంతం కావడానికి వారం రోజులుగా నిరంతరం శ్రమించిన అధికారులు, కంపెనీల ప్రతినిధులు, సుమారు 700 మంది వాలంటీర్ల సేవలను ప్రశంసించారు. ప్రభుత్వం ఒక్కటే ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలు కల్పించడం సాధ్యం కాదని, ప్రయివేటు రంగం కూడా ముందుకొచ్చి ఉపాధి అవకాశాల కల్పనలో కీలక పాత్ర పోషించాలని కోరారు. డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ, డిప్లొమా, ఐటీఐ, ఫార్మసీ తదితర విద్యార్హతలు కలిగిన యువతకు పరిశ్రమలు విస్తృత అవకాశాలు కల్పించాలన్నారు.? ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి విజ్ఞప్తి మేరకు కోదాడలో వీలైనంత త్వరగా 'టాస్క్' కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

జాబ్‌మేళాకు కంపెనీల స్పందన : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

మెగా జాబ్‌మేళాకు దాదాపు 365 కంపెనీలను ఆహ్వానించగా, సుమారు 350 కంపెనీలు స్పందించి కోదాడకు వచ్చాయని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలను నేరుగా అందుబాటులోకి తీసుకురావడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్లను తయారు చేసే తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ వంటి బహుళజాతి సంస్థలు హైదరాబాద్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయన్నారు. అయితే కోదాడ, హుజూర్‌నగర్, నడిగూడెం, మునగాల వంటి ప్రాంతాలకు చెందిన ఇంజినీరింగ్ పట్టభద్రులు ఆ సంస్థలను నేరుగా సంప్రదించే అవకాశం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ?తాను, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి దశాబ్దాలుగా ఏర్పరచుకున్న పరిచయాలను ఉపయోగించి వివిధ కంపెనీల ప్రతినిధులతో మాట్లాడామని చెప్పారు. పరిశ్రమల శాఖ, సింగరేణి కాలరీస్‌తోపాటు ఇతర ప్రభుత్వ సంస్థలు కూడా కంపెనీలను కోదాడకు తీసుకురావడంలో సహకరించాయని వివరించారు. ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ మెగా జాబ్ మేళా నిర్వహించారు. శాసనసభా పతి గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మె న్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్, ఎమ్మెల్సీ శం కర్ నాయక్, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ కె. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# దళిత, గిరిజనులకు భూములు పంచిన చరిత్ర కాంగ్రెస్‌దే : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

**భూమిలేని పేదలకు హక్కులు కల్పించాం**

భూమిలేని పేదలకు భూమి, హక్కులు లేని వారికి హక్కులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ విధానమని స్పష్టం చేశారు. దళిత, గిరిజనుల భూ హక్కులను కాపాడుతూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని తెలిపారు. అధికారంలోకి వస్తే దళితులకు మూడెకరాల భూమి ఇస్తామంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించారని విమర్శించారు. 'దళితులకు సంబంధించిన ఒక అంగుళం భూమి కూడా ప్రభుత్వం లాక్కోదు. మీ భూమిని తీసుకునే ఆలోచన కూడా ఈ ప్రభుత్వానికి లేదు. మీ భూముల విషయంలో మీరు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదు. ప్రజా ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది' మంత్రి భరోసా ఇచ్చారు. భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన, సర్వేలు, భూ సమస్యల పరిష్కారం వంటి ప్రక్రియలను ప్రజల భూములను లాక్కోవడానికి చేస్తున్న చర్యలుగా చూడటం సరికాదని స్పష్టం చేశారు. భూములపై ప్రజలకు ఉన్న హక్కులను స్పష్టంగా నమోదు చేయడం, భూ వివాదాలను పరిష్కరించడం, భూ హక్కులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. భూముల రీ-సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను గుర్తించి దళితులకు, గిరిజనులకు హక్కులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా నూతనకల్, మద్దిరాల ప్రాంతంలోని 15 రెవెన్యూ గ్రామాల్లో, మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో దశాబ్దాల భూ సమస్యలకు పరిష్కారం చూపించామని వివరించారు. భూమిపై హక్కులు కల్పించడం ద్వారా వారికి ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దళితుల భూముల విషయంలో కొంతమంది దొరలు కావాలనే భయాందోళనలు సృష్టిస్తూ... విషప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం దళితులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

## నేను బహుజనుల బాణాన్ని, యువకుల యుద్ధ నినాదాన్ని : కల్వకుంట్ల కవిత

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో కవిత మాట్లాడారు. తాను బహుజనుల బాణాన్ని అని చెప్పారు. తెలంగాణ ప్రజలు ఆశీర్వదిస్తే రేవంత్ రెడ్డి, కేసీఆర్, మోడీలతో పోరాటం చేసి చూపిస్తానన్నారు. ఎవరి మద్దతు లేకుండా ఒక మహిళ రాజకీయంగా ఎదగగలదని నిరూపిస్తానన్నారు. ఇన్నాళ్లు అయ్యాల పాలనలో ఒరిగిందేమీ లేదని ఇక తెలంగాణలో మాతృస్వామ్యం తెచ్చుకోవాల్సిన అవసరముందన్నారు. తెలంగాణ తెచ్చుకున్న తర్వాత బీఆర్ఎస్ కు, కాంగ్రెస్ అవకాశం ఇస్తే చేసేందేమీ లేదన్నారు. తనకు అవకాశం ఇస్తే ఒక తల్లిలాగా ఆలోచించి పాలన సాగిస్తానన్నారు.

ప్రజల కోసమే పార్టీ పెట్టా

తెలంగాణలో మాతృస్వామ్యాన్ని తెచ్చుకోవాల్సిన అవసరముందని కవిత అన్నారు. ఇన్నాళ్లు అయ్యాలు చేసిన పాలనలో మన బతుకులు ఏం మారాయో ఒక్కసారి ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. తెలంగాణ రాకముందు జరిగిన అన్యాయానికి ఆంధ్రోళ్లు బాధ్యులని అనుకున్నామని కానీ తెలంగాణ వచ్చిన 12 ఏళ్లలో మన బతుకులు ఏం మారాయని ప్రశ్నించారు. రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలు వంచనకు గురయ్యారన్నారు. బాధ్యతలేని పార్టీలు, నాయకుల కారణంగానే ఈ పరిస్థితి వచ్చిందని చెప్పారు. ఇప్పుడు తెలంగాణ ప్రజల కోసం కదనరంగంలో యుద్ధం చేసే నాయకుల అవసరముందన్నారు. అందుకోసం తాను పార్టీ పెట్టి మీ ముందుకు వచ్చానని చెప్పారు. తనకోసమో, కొంతమంది నాయకుల కోసమో పార్టీ పెట్టలేదని, తెలంగాణ ప్రజల జీవితాలను మార్చేందుకే తెలంగాణ రక్షణ సేన పెట్టానని చెప్పారు. కోస్గీకి తాను 2009 లో టీడీపీతో పొత్తులో భాగంగా చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డిలతో కలిసి వచ్చానని అన్నారు.

పాంచజన్యంతో ప్రజల జీవితాల్లో వెలుగులు

సమాజంలో ఆధర్మం పెరిగిపోయినప్పుడు శ్రీకృష్ణుడు పాంచజన్యం ఊది ధర్మపోరాటాన్ని చేస్తారని....తాము కూడా తెలంగాణ రక్షణ సేన ద్వారా అదే పనిచేయబోతున్నామని చెప్పారు. తెలంగాణ ప్రజలు విద్య కోసం రూపాయి కూడా ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు. జనంబాటలో నాగర్ కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ కు వెళ్తే అక్కడి పరిస్థితిని ఓ మహిళ తనకు చెబుతుంటే ఎంతో ఆవేదన చెందానన్నరు. తన బిడ్డకు పుట్టిన బిడ్డను చూడాలంటే వెయ్యి రూపాయలు లంచం అడిగారని ఆమె చెప్పిందన్నారు. ఇదేనా మనం కోరుకున్న తెలంగాణ అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక ఎంత పెద్ద జబ్బైనా సరే ఒక్క రూపాయి కూడా ప్రజలు ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు. తాను ఇవ్వన్నీ చెబుతుంటే కొంతమంది చిన్నపిల్ల, ఆడబిడ్డ అంటూ నవ్వుతున్నారని కవిత అన్నారు. కానీ తాను ఒక తల్లిని అని తల్లి హృదయంతో ఆలోచిస్తానని చెప్పారు. విద్య, వైద్యం కోసం లక్ష కోట్లు ఖర్చు అయినా పర్వాలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూత్ ను నమ్మొద్దు అంటున్నాడు. మరి ఆయన బూతులను నమ్మాలా అని ప్రశ్నించారు. మన యువతను నమ్మి వారి బిజినెస్ ఐడియాలను ప్రోత్సహించేందుకు 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణాలు ఇస్తామన్నారు.

పదిలక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోతే పేరు మార్చుకుంటా

రాష్ట్రంలో రైతుల పరిస్థితి పై కవిత ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా, కరెంట్, నీళ్లు, రైతు భరోసా, మద్దతు ధర ఇలా ప్రతి దానికి రైతులు బాధపడే పరిస్థితి వచ్చిందని చెప్పారు. అధికారుల కాళ్లపై పడి రైతులు వేడుకుంటున్న సంఘటనలు హృదయాన్ని కలిచివేస్తున్నాయన్నారు. రైతులకు కనీసం సాగు నీళ్లు ఇవ్వటం కూడా ఈ ప్రభుత్వానికి చేతకావటం లేదని విమర్శించారు. జూరాల వద్ద రెగ్యులేటర్ ను పగలకొట్టి రైతులు నీళ్లు తీసుకునే పరిస్థితి వచ్చిందంటే ఈ ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. జూరాల నుంచి రోజుకు 3 టీఎంసీలు ఎత్తిపోసే అవకాశం ఉన్న సరే చేయటం లేదని మండిపడ్డారు. తాము అధికారంలోకి వచ్చాక జూరాల నుంచి నీటిని ఎత్తిపోసి కొడంగల్, మక్తల్, నారాయణ్ నుంచి ఇబ్రహీం పట్నం వరకు 10 లక్షల ఎకరాలకు నీళ్లిస్తామని భరోసా ఇచ్చారు. లేదంటే పేరు మార్చుకుంటానని సవాల్ విసిరారు.

కొడంగల్ లో ఇందిరమ్మ ఇళ్లకు కూడా డబ్బులు అడుగుతున్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు కూడా డబ్బులు అడుగుతున్నారని కవిత చెప్పారు. ఇప్పటికీ నీళ్లు రాని ఎన్నో గ్రామాలు ఉన్నాయని, రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉందని చెప్పారు. ఆయన తీసుకొచ్చిన ఇంజనీరింగ్ కాలేజ్ మళ్లీ వెనక్కి వెళ్లిందన్నారు. గట్టు, కేటిదొడ్డు మండలాల్లో అఫ్ఘనిస్తాన్ తో సమానంగా అక్షరాస్యత ఉందని...అందుకు సీఎం సిగ్గుపడాలన్నారు. విద్యా శాఖ మంత్రిగాను ఉన్న ముఖ్యమంత్రి రెండేళ్లలో పరిస్థితి మార్చాలని డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలో ప్రజలు కాంగ్రెస్ కు 13 సీట్లు ఇస్తే ఎమ్మెల్యేలు ఇసుక, మట్టి, ఇందిరమ్మ ఇండ్లలో డబ్బుల దందా చేస్తున్నారని కవిత విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోని ఈ కాంగ్రెస్ పార్టీని గద్దె దించాలని కోరారు.

కవిత నోట గద్దర్ పాట

కోస్గీ సభలో గద్దర్ పాటతో కవిత ఆకట్టుకున్నారు. అసెంబ్లీలో అధికార, ప్రతిపక్షాల తీరు గురించి చెబుతూ ఆమె గద్దర్ పాటను పాడారు. భలే గుంది అసెంబ్లీ అంటూ గద్దర్ గతంలో పాడిన పాటను పాడి వినిపించటంతో ప్రజలంతా పెద్ద ఎత్తున చప్పట్లతో హోరెత్తించారు.

చంద్రబాబు, రేవంత్ తర్వాత నేనే సీఎం

2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే కోస్గి కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో తాను, చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి మహా కూటమి తరపున ప్రకారం చేశామని గుర్తు చేశారు. ఆ రోజు కోస్గి సభలో పాల్గొన్న చంద్రబాబు, రేవంత్ రెడ్డి సీఎంలు అయ్యారని.. వచ్చే ఎన్నికల్లో గెలిచి తాను సీఎం అవుతానని ధీమా వ్యక్తం చేశారు.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక




# ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న డాక్టర్ సీతలే రమేష్





**రక్తదానం.. అన్నదానం.. సమాజ సేవలకు గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక పురస్కారం**

**పోతంగల్/ సెప్టెంబర్ 20 (జనసంఘర్షణ):**

సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ, రక్తదానం, యాచకులకు అన్నదానం, వివిధ సమాజ సేవా కార్యక్రమాల్లో తనవంతు బాధ్యతగా సేవలందిస్తున్న డాక్టర్ సీతలే రమేష్కు అరుదైన గౌరవం లభించింది. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో భారత్ రక్తదాన్ సేవా మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారం అందజేశారు. ఉమ్మడి నిజామాబాద్--కామారెడ్డి జిల్లాల్లో రక్తదాన కార్యక్రమాలతో పాటు యాచకులకు అన్నదానం, వివిధ సమాజ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ నలుగురికి అండగా నిలుస్తున్న డాక్టర్ సీతలే రమేష్ సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించినట్లు తెలిపారు. పురస్కారం అందుకున్న అనంతరం డాక్టర్ సీతలే రమేష్ మాట్లాడుతూ.. "ముందుగా మా అమ్మానాన్నలకు పాదాభివందనం. ఈ రోజు నాకు ఒక మంచి గుర్తింపు వచ్చింది, ఒక స్థాయి లభించింది అంటే అందుకు ప్రతి ఒక్కరి సహకారం నాకు తోడుగా నిలిచింది. నాతో మీరు పంచుకున్న ప్రేమ, మీ అందరి ప్రోత్సాహం, సహకారంతో నేను చేసే సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నాను. నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు" అని అన్నారు. సేవా కార్యక్రమాలకు గుర్తింపు లభించడం మరింత బాధ్యతను పెంచుతుందని, భవిష్యత్తులోనూ తనకు సాధ్యమైనంత వరకు సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతానని తెలిపారు. "సేవే మనది.. ప్రతిఫలం ఆ భగవంతునిది" అనే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న డాక్టర్ సీతలే రమేష్.. "అందరూ బాగుండాలి.. అందులో మనమూ ఉండాలి" అనే ఆదర్శ సందేశంతో తన సేవా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ, నలుగురికి ఉపయోగపడే విధంగా ముందుకు సాగుతున్న డాక్టర్ సీతలే రమేష్కు లభించిన ఈ పురస్కారం పలువురిని ఆనందానికి గురిచేసింది. సేవకు గుర్తింపు లభించడం ద్వారా మరింత మంది సామాజిక సేవ వైపు అడుగులు వేయాలనే స్ఫూర్తి కలుగుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి.





**మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జన సంఘర్షణ)**

ఆదిదేవుడు విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మెదక్ పట్టణంలోని శాంతి నగర్ లో శాంతి నగర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన విఘ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. విఘ్నేశ్వరుడు విఘ్నాలను తొలగించి ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకున్నారు. మెదక్ పట్టణంతో పాటు జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో జీవించాలని ఆకాంక్షించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో యువత, నిర్వాహకులు సమన్వయంతో వ్యవహరిస్తూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. గణనాథుని ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, ఆనందం కలగాలని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం గణేష్ మండలి సభ్యులు పద్మ దేవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, నాయకుడు న్యాయవాది జీవన్ రావు, పట్టణ పార్టీ కో - కన్వీనర్ గడ్డమీద కృష్ణ గౌడ్, కౌన్సిలర్ దీపక్ కుమార్, శాంతి నగర్ గణేష్ మండలి సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలుసంతోషాన్నివ్వాలి విషాదాన్నిమిగల్చకూడదు.

**క్రీడలు దేహదారుఢ్యంతో పాటుమానసికఉల్లాసాన్ని అందిస్తాయి.**

**యువత క్రీడల్లో రాణిస్తూ. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి.**

**ఎస్సై శ్రీనివాస్ గౌడ్.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జన సంఘర్షణ)**

పండుగలు ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలి తప్ప. కుటుంబ సభ్యులకు విషాదాన్ని మిగల్చకూడదని మెదక్ జిల్లా పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పండుగ వేళ యువత అప్రమత్తంగా ఉంటూఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా బాధ్యతగా వ్యవహరించాలనిసూచించారు. ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేటలోని ఉన్నత పాఠశాల మైదానంలో హనుమాన్ బాల గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ను ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు కేవలం శారీరక దృఢత్వాన్నే కాకుండా మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ, స్నేహభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మైదానంలో యువత ఉత్సాహంగా క్రికెట్ ఆడుతుండటాన్ని చూసిఆయనఅభినందించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. యువత తమ ప్రతిభను క్రీడల్లో చాటుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గణేష్ఉత్సవాలసందర్భంగా యువత, నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలని నిమజ్జన సమయం లో జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి సహకారంతో పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవచ్చన్నారు. టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులు ఉత్సాహంగా పోటీపడగా యువత కేరింతలు, క్రీడాభిమానుల సందడి మధ్య క్రీడా ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది.



## గొల్పర్తి గ్రామ కుమ్మరి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.

**అధ్యక్షునిగా కుమ్మరి కుమార్.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జన సంఘర్షణ)**




మెదక్ జిల్లా రామాయంపేట మండలం గొల్పర్తి గ్రామ కుమ్మరి సంఘం నూతన పాలకవర్గం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షుడు కుమ్మరి కుమార్, ఉపాధ్యక్షుడు కుమ్మరి శ్రీకాంత్, కోశాధికారి కుమ్మరి నవీన్, ప్రధాన కార్యదర్శి, కుమ్మరి స్వామి, ప్రధాన కార్యదర్శి కుమ్మరి నరేష్, ప్రత్యేక సలహాదారుడు కుమ్మరి రాజు (ఆర్టిసి), కుమ్మరి సంఘం పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## తెలంగాణపై మళ్లీ వరుణుడి పంజా!

**మెదక్ సహా 24 జిల్లాలకు భారీ వర్ష సూచన.**

**రానున్న 24 గంటలు కీలకం. అక్కడక్కడ కుండపోతకు అవకాశం.**

**అప్రమత్తంగా ఉండాలన్న టి జి ఐ సి సి సి.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జన సంఘర్షణ)**



తెలంగాణపై మరోసారి వరుణుడు ప్రతాపం చూపే సూచనలు కనిపిస్తున్నాయి. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ హెచ్చరించింది. భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, హైదరాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, జగిత్యాల, కామారెడ్డి, ఖమ్మం, మహబూబాబాద్, మహబూబ్నగర్, మెదక్, మేడ్చల్--మల్కాజిగిరి, ములుగు, నాగర్కర్నూల్, నల్గొండ, నారాయణపేట, రంగారెడ్డి, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఉమ్మడి మెదక్కు వర్ష హెచ్చరిక ప్రత్యేకంగా మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట మూడు జిల్లాలు హెచ్చరిక జాబితాలో ఉండటంతో ఉమ్మడి మెదక్ జిల్లాపై వర్ష ప్రభావం ఉండే అవకాశం కనిపిస్తోంది. భారీ వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరడం, వాగులు--వంకల్లో ప్రవాహం పెరగడం వంటి పరిస్థితులు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అత్యవసరం అయితే తప్ప ఉద్ధృతంగా ప్రవహించే వాగులు, కల్వర్టులు దాటే ప్రయత్నం చేయరాదు. రైతులు పొలాల్లోని పంటలు, ధాన్యం, వ్యవసాయ సామగ్రిని వర్షం నుంచికాపాడుకునేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంమంచిది. మొత్తంగా రానున్న 24 గంటలు వర్షాల విషయంలో అప్రమత్తత అవసరమని హెచ్చరిక స్పష్టం చేస్తోంది.

## దామరచెరువు, తొనిగండ్ల, అక్కన్నపేట గ్రామాలలో వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జన సంఘర్షణ)**



మెదక్ జిల్లా రామాయంపేట మండలం దామర చెరువు, తొనిగండ్ల, అక్కన్నపేట గ్రామాలలో వినాయక వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం ఆదివారం చేపట్టడం జరిగింది. గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్, నవ ముదిరాజ్ సంఘం యూత్ సభ్యుల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రతిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని యూత్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రాగునీటి కోసం మహిళల ధర్నా జాతీయ రహదారిపై బైఠాయింపు, నిలిచిపోయిన రాకపోకలు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జన సంఘర్షణ)**



మెదక్ జిల్లా కొల్చారం మండలం పోతంశెట్టి పల్లి చౌరస్తా సమీపంలోని కొన్ని కుటుంబాలు నాలుగేళ్లుగా నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి సమస్య పరిష్కారం కోసం మెదక్-హైదరాబాద్ జాతీయ రహదారి సమీపంలోని దర్గా వెనక భాగంలో రక్షిత మంచినీటి ట్యాంకును ఏర్పాటు చేసినప్పటికి అందులో ఇప్పటివరకు ట్యాంకకు నీటి కనెక్షన్ ఇవ్వలేదని స్థానికులు ఆరాధిస్తున్నారు. దీంతో ట్యాంక్ కథ మూడు సంవత్సరాల క్రితం నిర్మించిన తమ దాహార్తి మాత్రం తీయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎలక్షన్లో వారం. పది రోజులలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని సర్పంచ్, ఉప సర్పంచ్, బరిలో ఉన్నటువంటి నాయకులు త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. కానీ ఇప్పటికీ తమ గోడును పట్టించుకోవడం లేదని . కాలనీవాసులు స్థానిక ప్రజలు ఎన్నోసార్లు ఫోన్ చేస్తే తప్ప ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారని తెలిపారు. దీంతో కూడా చాలా ఇబ్బందులు పడ్డామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే అధికారులు త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం చూపాలని లేకపోతే రోడ్డుపై భారీ ఎత్తున ధర్మాలు చేస్తామని స్థానికులు తెలిపారు.

## మెదక్ కుంకుమార్చన, మహా అన్నదాన కార్యక్రమం.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జన సంఘర్షణ)**



మెదక్ పట్టణంలోని స్థానిక జమ్మికుంట వీధిలో జై భవాని గణేష్ మండలి ఆధ్వర్యంలో గణపయ్య ఆశీర్వాదంతో నిర్వహిశీచిన కుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమశీ నిర్వహించారు. కాలనీవాసులు స్థానిక కౌన్సిలర్ ను శాలువాతో సన్మానించారు. భక్తులు అధిక సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని మండప నిర్వాహకులు తెలిపారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక

## రక్తదానం గుర్తించిన స్వామి వివేకానంద ఫౌండేషన్ సంతోష్ కి ఘనంగా సన్మానం చేశారు







**వర్ని: సెప్టెంబర్20(జన సంఘర్షణ)**

నిజామాబాద్ జిల్లా వర్ని మండలం తగిలే పల్లి గ్రామం మీయొక్క సంతోష్ యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆత్మకూరు మండలంలో రక్తదానాలు సేవ, సహాయ కార్యక్రమాల గురించి మన స్వామి వివేకానంద ఫౌండేషన్ తరపున నిజామాబాద్ జిల్లా తరపున అవగాహన కల్పించడం జరిగింది. సేవ సహాయం మనది ప్రతిఫలం ఆ భగవంతునిది. స్వామి వివేకానంద ఫౌండేషన్, తగిలేపల్లి గ్రామానికి చెందిన సంతోష్. నిజామాబాద్ జిల్లా స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో రక్తదాన కార్యక్రమాలు వివేకానంద ఫౌండేషన్ సమస్త రక్తదాన శిబిరం సంతోష్ వివేకానంద ఫౌండేషన్ ఫండ్స్ లక్షణం సంతోష్ తెలిపారు.

## ఇండియన్ యూత్ గణేష్ మండలి అన్న ప్రసన్న అందించారు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

**రుద్రూర్: సెప్టెంబర్ 20( జన సంఘర్షణ)**



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రము ఈరోజు అంబేద్కర్ కాలనీ లో ఇండియన్ యూత్ గణేష్ మండల్ వద్ద అన్నదాన కార్యక్రమం సిద్ధి వినాయక ఆ ఒక్క పూజలు అందించి ఇండియన్ యూత్ గణేష్ మండల్ వద్ద అన్న ప్రసన్న చేశారు అన్నదాన కార్యక్రమంలో చుట్టుపక్క గ్రామస్తులు రుద్రూర్ గ్రామస్తులు ఈ యొక్క అన్నదానం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

## బోర్లం రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా సంఘం సాయిరెడ్డి.. ప్రధాన కార్యదర్శిగా పెద్దపట్లోళ్ల దేవేందర్ రెడ్డి

**బోర్లం బాన్సుడు ప్రతినిధి, సెప్టెంబర్ 20 (జనసంఘర్షణ):**



బోర్లం గ్రామంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించి, సభ్యుల సహకారంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా సంఘం సాయిరెడ్డి, ఉపాధ్యక్షులుగా గొబ్బురు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెద్దపట్లోళ్ల దేవేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా బసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా బంబెర రాజిరెడ్డి ఎన్నికయ్యారు. సలహాదారులుగా సంఘం పాపిరెడ్డి, చిన్నపట్లోళ్ల వెంకట్రాంరెడ్డి, క్యాంపు సంఘం శ్రీనివాస్ రెడ్డి, పట్లోళ్ల పర్వారెడ్డి, కమటాల శ్రీనివాస్ రెడ్డి, గొబ్బురు జనార్దన్ రెడ్డిలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో బోర్లం రెడ్డి సంఘం కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొని నూతన కార్యవర్గం ఎన్నికను విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ బోర్లం రెడ్డి సంఘం తరపున, నూతన పాలకవర్గం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఖలీల్,కిష్టయ్యను పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జన సంఘర్షణ)**



మెదక్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు తారకరామ నగర్‌కు చెందిన టీఆర్ఎస్ నాయకులు ఇనాయత్ తండ్రి ఖలీల్, కిష్టయ్య అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి వారిని పరామర్శించారు. వారి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, మనోధైర్యంతో ఉండాలని సూచించారు. వీరి వెంట మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, నాయకులు న్యాయవాది,జీవన్ రావు,నాయకులు సాయి,శివ తదితరులు ఉన్నారు.

## ప్రజల సంక్షేమమే మా లక్ష్యం వార్డ్ కౌన్సిలర్ గంట సంపత్.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జన సంఘర్షణ)**



మెదక్ పట్టణంలోని 18 వార్డ్ లో పర్యటించిన కౌన్సిలర్ గంట సంపత్ ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే నా లక్ష్యం అని అన్నారు. ప్రస్తుతం18వ వార్డులో డ్రైనేజీ పనులు వేగవంతం చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆశీస్సులతో అభివృద్ధి చేస్తున్నమని తెలిపారు. త్వరలో సిసి రోడ్లు,తాగునీరు. పారిశుద్ధ్యం వంటి పూర్తి పనులు చేయనున్నామని ఆయన తెలిపారు. ప్రసిద్ధిగాంచిన మెదక్ సిఎస్ఐ చర్చి ప్రాంగణంలోరూపురేఖలు మారుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మున్సిపల్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండలి అన్నదాన కార్యక్రమానికి పద్మ దేవేందర్ రెడ్డి హాజరు.





**భక్తిశ్రద్ధలతో అన్నదానం.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జన సంఘర్షణ)**

మెదక్ పట్టణంలోని హౌసింగ్ బోర్డులో శ్రీ ఛత్రపతి శివాజీ గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగాజరిగింది. కార్యక్రమానికి మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి హాజరై భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న మండలి సభ్యులను పద్మ దేవేందర్ రెడ్డి అభినందించారు. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్,కౌన్సిలర్ ఆంజనేయులు,స్థానిక కౌన్సిలర్ స్వరూప,నాయకులు జీవన్‌రావు,మాయ మల్లేశం, సాయి కుమార్,ఉత్సవ కమిటీ సభ్యులు రాజీవ్,కేశు,నాగ, సంతోష్ ,శివ ,శ్రవణ్ రెడ్డి,పబ్బ శివ,సంతోష్, రవి,సిద్ధు, నాగిరెడ్డి, మహిళలు లు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీర్కూర్ లో ఘనంగా శ్రీ గణపతి మహా అన్నదాన కార్యక్రమం గంగ పుత్రులు గ్రామ సర్పంచ్ ధర్మతేజ కి ఘనంగా చేశారు

**బీర్కూర్: సెప్టెంబర్20(జన సంఘర్షణ)**



నిజాంబాద్ జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఆధ్యాత్మిక శోభతో, ఉత్సాహంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గణపతి పండుగ పురస్కరించుకొని గంగపుత్ర సంఘం (బోయి సంఘం) లో బోధన్ అప్పర్ సెట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మహా అన్నదాన కార్యక్రమం' ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, భక్తులకు స్వయంగా అన్నదానం గావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ గారు హాజరై, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ --- పండుగల వేళ ఇలాంటి దానధర్మాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, ప్రజలందరిపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. సమాజంలో ఐక్యతకు, ఆధ్యాత్మిక భావనకు ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో: ఉలే పీరయ్య (ప్రెసిడెంట్)?నర్రా సాయిలుటైగర్ సాయిలు నర్రా చిన్న గంగారాం వీరితో పాటు గంగపుత్ర సంఘం ప్రతినిధులు, యువకులు, గ్రామంలోని పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులందరూ స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి, నిర్వాహకుల సేవలను కొనియాడారు.

## విషాదంలోనూ బాధిత కుటుంబాలకు భరోసా.







**మృతుల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి.**

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జన సంఘర్షణ)**

మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని తమ్మాయిపల్లి, మిన్‌పూర్ గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. తమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ సక్కురు నాయక్ భార్య రుక్కిబాయి శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్నపద్మాదేవేందర్‌రెడ్డి తమ్మాయిపల్లికి చేరుకుని రుక్కిబాయి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మిన్‌పూర్ గ్రామంలో మృతి చెందిన కర్రోళ్ల. హన్మయ్య కుటుంబాన్ని పరామర్శించారు. హన్మయ్య మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. వీరి వెంట తమ్మాయిపల్లి గ్రామ ఉప సర్పంచ్ అనిల్‌రెడ్డి,టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుభాష్‌రెడ్డి, నార్సింగ్, సర్పంచ్ మల్లేశం, అరికెలా మాజీ సర్పంచ్ చిట్యాల కవిత, రవీందర్,మిన్‌పూర్ సర్పంచ్ అల్లారం యేసు,మాజీ సర్పంచ్ లింగారెడ్డి,మాజీ ఎంపీటీసీ కుబేరుడు,నాయకులు గోపాల్,కిరణ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ లు శ్రీనాథరావు, శ్రావంతి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## చర్ల మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే

**తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య**

**భద్రాద్రికొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, సెప్టెంబర్ 20(జనసంఘర్షణ):**

చర్ల మండలంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య, చర్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరప శ్రీనివాసరావు ని అడిగి తెలుసుకున్నారు. రైతులకు మెరుగైన సేవలు అందించాలని, వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అనంతరం, చర్లలోని సీనియర్ జర్నలిస్టు ఈనాడు గిరి తల్లి ఇటీవల మరణించగా, వారి కార్యక్రమాలు, జరుగుతున్నందున వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు , పిఎసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, ఆత్మ కమిటీ డైరెక్టర్ అలవాల బాలు, సేవాదళ్ అధ్యక్షుడు చల్లకోటు వాసుదేవరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారి రామకృష్ణ , మాజీ మండల అధ్యక్షులు ఆవులు విజయభాస్కర్ రెడ్డి, చర్ల మేజర్ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ కాపుల కృష్ణ, కోసరాజు రాజా , ఆవుల శ్రీనివాసరావు, కోట రత్నాచి, గుడపాటి రామకృష్ణ, తోట మల్ల వరప్రసాద్, సుందరి సురేష్, పటేల్ వెంకటేశ్వర్లు, సాదం శ్రీనివాసరావు, మునిగిల సాగర్, రమణయ్య, పవన్, పరిటాల సంతోష్, శ్యామల తరుణ్, శ్రీను, కల్లూరు నాగేష్, కురసా నాగేష్, తదితరులు పాల్గొన్నారు.



# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

సెప్టెంబర్ | సోమవారం | 21 | 2026




# మోటకొండూర్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్





**గొంగిడి సునిత సభాధ్యక్షతన, సిరబోయిన మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో మోటకొండూరులో భారీగా బీఆర్ఎస్‌లోకి చేరికలు**

**మండల నడిబొడ్డున ఏర్పాటుచేసిన సభ వేదికపై భారీగా గులాబీ పార్టీలో చేరికలు**

**భారీగా తరలివచ్చిన వివిధ గ్రామాల పార్టీ ముఖ్య శ్రేణులు కార్యకర్తలు**

**యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు/ సెప్టెంబర్ 20(జన సంఘర్షణ):**

మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ముఖ్య నేత సిరబోయిన మల్లేష్ యాదవ్ పార్టీని వీడి గులాబీ కండువా కప్పుకున్నారు ఆయన ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన మాజీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో నిబద్ధతతో ఎంతగానో సేవలను అందించిన తనకు గుర్తింపు లభించకపోవడం మరియు రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అనుసరిస్తున్న విధానాలు నచ్చకపోవడంతోనే పార్టీ మారుతున్నానని మల్లేష్ యాదవ్ ఆరోపించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన హరీష్ రావు, పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్రంలో రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై హరీష్ రావు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో సుమారు 35 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసి కరెంట్ కోతలకు కారణమైందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఎనిమిది గంటలే ఇస్తోందని, రాను రాను దీన్ని మూడు గంటలకు కుదించినా ఆశ్చర్యపోనక్కర్లేదని అన్నారు. విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గు నిల్వలు మన సింగరేణిలోనే ఉన్నప్పటికీ, దాన్ని సరైన విధంగా వాడుకోకుండా పక్కన పెట్టడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. ఈ కరెంట్ కోతలపై స్థానిక మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. అలాగే రాష్ట్రంలో ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయని, యూరియా బస్తాల కోసం రైతులు తమ చెప్పులను లైన్లలో పెట్టి గంటల తరబడి నిల్చోవాల్సిన పాత రోజులు మళ్లీ వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. మనకు కృష్ణా జలాలు అందుబాటులో ఉన్నా, వాటిని పట్టిసీమ, రాయలసీమలకు తరలిస్తూ తెలంగాణ రైతాంగాన్ని రేవంత్ ప్రభుత్వం ఎండగడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న దుస్థితి ప్రకృతి వైపరీత్యం వల్ల వచ్చింది కాదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగానితనం వల్ల ఏర్పడిన కృత్రిమ కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల్లోని అమాయక ప్రజల, పేద రైతుల భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఈ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు అసెంబ్లీ లోపలా, బయటా నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, నిరుద్యోగ భృతి, మహాలక్ష్మి పథకం, ఫీజు రియంబర్స్ మెంట్, దళితులకు దళిత బంధు, ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12,000 ఇస్తామన్న హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అటకెక్కించిందని మండిపడ్డారు. నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి, కేవలం 16,000 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలపై నిలదీస్తున్నందుకు, ప్రజాస్తులను కాపాడుతున్నందుకు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెడుతూ రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని హరీష్ రావు మండిపడ్డారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి బీఆర్ఎస్ నాయకులపై బురదజల్లడమే కాకుండా, కేసీఆర్ చావును కోరుకునే స్థాయికి రేవంత్ రెడ్డి దిగజారారని విమర్శించారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ నాయకులు భూ ఆక్రమణలు, కబ్జాలు, 30 శాతం కమీషన్ల దందాలో మునిగిపోయారని ఆరోపించారు. "ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు.. ఆడలేక పాత గజ్జలు" అన్న సామెత చందంగా రేవంత్ రెడ్డి పాలన సాగుతోందని హరీష్ రావు ఎద్దేవా చేశారు. రాబోయే రెండు సంవత్సరాలలో కాంగ్రెస్ వైఫల్యాలు మరింత స్పష్టమై, రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే ఏర్పాటు కాబోతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయన ప్రసంగాన్ని ముగించారు.

సబ్‌స్టేషన్‌లో లాగ్ బుక్స్ మాయంపై హరీష్ రావు ఆగ్రహం:

సభ ముగిసిన అనంతరం, మోటకొండూరు మండల పరిధిలోని రైతులకు కనీసం 7 గంటల కరెంట్ కూడా రావడం లేదని స్థానిక రైతులు ఇచ్చిన ఫిర్యాదుతో మాజీ మంత్రి హరీష్ రావు నేరుగా స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ను సందర్శించారు. తాము వస్తున్నామనే సమాచారంతో వాస్తవాలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతో అధికారులు సబ్‌స్టేషన్‌లోని విద్యుత్ సరఫరాకు సంబంధించిన లాగ్ బుక్స్‌ను మాయం చేశారని హరీష్ రావు తీవ్రంగా ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు తమ సొంత నియోజకవర్గాల్లోని ప్రజా సమస్యలను, రైతుల బాధలను గాలికొదిలేసి, రాజకీయం కోసం ఇతర నియోజకవర్గాల పొలాల వెంట, ఫార్మ్‌హౌస్‌ల చుట్టూ తిరుగుతున్నారని మండిపడ్డారు. బఫర్ జోన్లలో యథేచ్ఛగా వెలిసిన కాంగ్రెస్ అగ్రనేతల ఫార్మ్‌హౌస్‌లపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, అక్కడ కూల్చివేతలు ఎందుకు జరగడం లేదని ఆయన నిలదీశారు. ఈ సభ మరియు సబ్‌స్టేషన్ తనిఖీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, గొంగిడి మహేందర్ రెడ్డి, క్యామ మల్లేష్, బూడిద బిక్షమయ్య, నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య మరియు స్థానిక జిల్లా, మండల స్థాయి పార్టీ ముఖ్య ప్రజాప్రతినిధులు, మరియు వేలాదిగా తరలివచ్చిన రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమం

**పైళ్ళ ఆశయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు**

**చెన్నూరు మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గా పుట్టా కృష్ణమాచారి ఎన్నిక.**


**మంచిర్యాల జిల్లా, చెన్నూరు మండలం, సెప్టెంబర్ 20(జనసంఘర్షణ):**




చెన్నూరు టౌన్ కేంద్రంలో జరిగిన సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశం శ్యామల ఉమారాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిన 70 సంవత్సరాలు గడిచినా కూడా ఆ పోరాటం యొక్క ఘటాలు, అనేకమంది కమ్యూనిస్టు నేతలు ప్రాణ త్యాగాలు చేయడం ప్రజలు పోరాటంతో నిజాం సర్కార్ కూలిపోయి తెలంగాణకు 1948సెప్టెంబర్ 17 నాడు విముక్తి కలిగిందని. ఈ విముక్తి కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగినది తప్ప, ఇందులో బూర్జువ పార్టీల పాత్ర లేదని తెలిపారు. ఆనాడు జరిగిన వీర తెలంగాణ రైతాంగ పోరాటం ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమి పేదలకు దక్కిందని భూసంస్కరణ చట్టాలు సాధించబడ్డాయని తెలిపారు. నేటి పాలకులు ఆ చట్టాలను తుంగలో తొక్కుతూ పేదలపై భారాలు మోపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీ ల వాగ్దానాల అమలు రైతు, రుణమాఫీ, పెన్షన్ల పెంపు, వ్యవసాయ కూలీలకు యాడాదికి 12 వేల ఆర్థిక సహకారం, పోడు భూములకు పట్టాలు, వాటన్నింటినీ అమలు చేయాలని. లేనియెడల పెద్ద ఎత్తున ప్రజల సమీకరించి ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి బోడంకి చందు మాట్లాడుతూ ఎల్ ఎన్ ప్రభావం వల్ల జిల్లాలో కరువు ఏర్పడుతుందని కూలీలు పనులు దొరకక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతుందని ఈ సందర్భంగా వారు విమర్శించారు. కౌలు రైతులకు సకాలంలో యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, ఎర్ర పున్నం, సిపిఎం కోటపల్లి మండల కార్యదర్శికావేరి రవి, చెన్నూరు మండల కమిటీ సభ్యులు కరీమా, సమ్మక్క, పయిరాల రాములు, భోగే సత్యం, బండారి శ్రీనివాస్, చంద్రన్న తదితరులు పాల్గొన్నారు. చెన్నూరు మండల సిపిఎం కార్యదర్శిగా పుట్ట కృష్ణమాచారి ఎన్నిక. ఈ సందర్భంగా సిపిఎం చెన్నూరు మండల కార్యదర్శిగా పుట్టా కృష్ణమాచారిని మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య.


**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 (జన సంఘర్షణ)**



ఉరి వేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్ జిల్లా పాపన్నపేట మండల పరిధిలోని మల్లంపేట గ్రామ శివారులో చోటు చేసుకుంది. పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ వివరాల ప్రకారం మల్లంపేట గ్రామానికి చెందిన కోరబోయిన సాయిలు(41) చేపలు పడుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా పని చేయకుండా ఖాళీగా ఉండడంతో చిన్నపాటి అప్పులు అయ్యాయి. కాగా మధ్యాహ్నం సమయంలో సాయిలు మద్యం సేవించి ఇంటికి రాగా భార్య ఎందుకు మద్యం తాగావు అని అడగడంతో కోపంతో ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయాడన్నారు. క్షణికావేశంలో గ్రామ శివారులో ఉన్న నర్సాద్రి కుంట సమీపంలో ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మధ్యాహ్నం సమయంలో అటువైపు వెళ్లిన స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు. పోలీసులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి భార్య నాగరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.

## రుద్రూర్ రెండు లక్షల గరికతో శ్రీ సిద్ధి వినాయక అలంకరణ

**రుద్రూర్: సెప్టెంబర్ 20(జన సంఘర్షణ)**



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలోని!!! శ్రీ సార్వజనిక్ గణేష్ మండపంలో కొలువుదీరిన గణనాథుడిని ఆదివారం రెండు లక్షల గరికలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ అలంకరణను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి రాము శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి నిర్వాహకులు, సభ్యులు, మహిళలు, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మోటకొండూరు ప్రెస్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవం

- **ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతాం: సభ్యులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా- మోటకొండూరు/సెప్టెంబర్ 20(జన సంఘర్షణ):**




మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో మోటకొండూరు ప్రెస్ క్లబ్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డి (వార్త), ఉపాధ్యక్షుడు షేక్ ఉస్మాన్ (ప్రజాపక్షం), ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజు (జనంసాక్షి), సంయుక్త కార్యదర్శి సుధగాని నవీన్ గౌడ్ (మన తెలంగాణ), కోశాధికారి కంది చంద్రకళ రెడ్డి (ప్రజాదర్బార్), సహాయ కార్యదర్శులు కోల పరశు రాములు (నేటి వాస్తవాలు), గట్టిగొప్పుల శ్రీనివాస్ (నినాదం) తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బొల్లెపాక రాజేష్

- **తెలంగాణలోని మాదిగ జర్నలిస్టుల ఐక్యత సంక్షేమంతో పాటు వృత్తిపరమైన అభివృద్ధి కోసం కృషి చేస్తా!**
- **"బోల్లెపాక రాజేష్"**

**ధర్మసాగర్ , సెప్టెంబర్ 20 ( జన సంఘర్షణ )**






తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక సంపాదకులు బొల్లెపాక రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని ఫోరమ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుల నాగేందర్ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీసీసీఈ భవన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సదస్సులో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బొల్లెపాక రాజేష్ మాట్లాడుతూ తెలంగాణలోని మాదిగ జర్నలిస్టుల ఐక్యత, సంక్షేమం, వృత్తిపరమైన అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడంతో పాటు, రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఫోరమ్‌ను బలోపేతం చేస్తానని తెలిపారు. యువ జర్నలిస్టులకు మార్గదర్శకత్వం, వృత్తిపరమైన శిక్షణ అందించడంతో పాటు, మహిళా జర్నలిస్టుల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఫోరమ్‌ను వ్యక్తిగత ప్రయోజనాలకు అతీతంగా మాదిగ జర్నలిస్టుల సమష్టి ప్రయోజనాల కోసం పనిచేసే బలమైన వేదికగా తీర్చిదిద్దేందుకు నూతన కార్యవర్గంతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల మధ్య ఐక్యతను పెంపొందించి, కష్టకాలంలో సభ్యులకు అండగా నిలిచే విధంగా ఫోరమ్‌ను ముందుకు తీసుకెళ్తామని రాజేష్ తెలిపారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక

## ఎల్లమ్మ చెరువులో దూకి వ్యక్తి మృతి

**చెరువులో నుంచి బయటకు తీసి ఆసుపత్రికి తరలించినా అప్పటికే మృతి**

**సిరికొండ, సెప్టెంబర్ 20 (జనసంఘర్షణ):**



సిరికొండ మండలంలోని ఎల్లమ్మ చెరువులో దూకి పారిపల్లి సాయికుమార్ (32) మృతి చెందాడు. ఆదివారం సాయంత్రం సాయికుమార్ ఎల్లమ్మ చెరువులో దూకినట్లు సిరికొండ ఎస్సై రామకృష్ణ తెలిపారు. సాయికుమార్ చెరువులో దూకిన విషయం తెలుసుకున్న గ్రామస్థులు వెంటనే చెరువులోకి దిగి అతడిని బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే సాయికుమార్ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిరికొండ ఎస్సై రామకృష్ణ వివరించారు.

## విషాదం.. కారులో ఊపిరాడక చిన్నారి మృతి

**ఆడుకుంటూ కారులోకి ఎక్కిన బాలిక.. డోర్ లాక్ కావడంతో విషాదం**

**జూలూరుపాడు, సెప్టెంబర్ 20 (జనసంఘర్షణ):**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వినోబానగర్‌లో ఆదివారం విషాద ఘటన చోటుచేసుకుంది. కారులో చిక్కుకుపోయిన ఓ చిన్నారి ఊపిరాడక మృతి చెందింది. వినోబానగర్ సర్పంచ్ గంగావత్ నవీన్కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన పెద్ద కుమార్తె తన్విశ్రీ ఇంటి వద్ద ఆడుకుంటూ కారు ఎక్కింది. అనంతరం కారు డోర్ లాక్ కావడంతో చిన్నారి అందులోనే చిక్కుకుపోయింది. కుటుంబ సభ్యులు చిన్నారి కనిపించకపోవడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారు. దాదాపు రెండు గంటల తర్వాత కారులో పరిశీలించగా, ముందు భాగంలోని రెండు సీట్ల మధ్య చిన్నారి అపస్మారక స్థితిలో కనిపించింది. వెంటనే కుటుంబ సభ్యులు చిన్నారిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే బాలిక మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు.

## స్విగ్గీ డెలివరీతో రూ.53 లక్షల సంపాదన

**ఎనిమిదేళ్లుగా డెలివరీ పార్ట్‌నర్‌గా సేవలు.. పిల్లల చదువుకు, కుటుంబ భద్రతకు ఆదాయం**

**చెన్నై, సెప్టెంబర్ 20 (జనసంఘర్షణ):**







స్విగ్గీ డెలివరీ పార్ట్‌నర్‌గా పనిచేస్తూ చెన్నైకి చెందిన శంకర్ ఎనిమిదేళ్లలో రూ.53 లక్షలు సంపాదించినట్లు వెల్లడించారు. ఆయనకు సంబంధించిన కథనం ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఎనిమిదేళ్లుగా స్విగ్గీ డెలివరీ సేవలు అందిస్తున్న శంకర్.. ఈ పని ద్వారా వచ్చిన ఆదాయంతో తన పిల్లలను చదివిస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించగలిగానని పేర్కొన్నారు. డెలివరీ పనిలో నిర్ణీత పని వేళలు లేకపోవడం వల్ల కుటుంబ జీవితాన్ని, పనిని సమతుల్యం చేసుకోగలుగుతున్నానని శంకర్ తెలిపారు. సాధారణంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు, సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు డెలివరీలు చేస్తానని వివరించారు. కష్టపడి పనిచేస్తూ వచ్చిన ఆదాయాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకుంటూ ముందుకు సాగుతున్న శంకర్ కథనం పలువురి దృష్టిని ఆకర్షిస్తోంది.

## భారతీయ బాల్ గణేష్ మండపం వద్ద మహా అన్నప్రసాదం

**భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరణ**

**మద్నూర్, సెప్టెంబర్ 20 (జనసంఘర్షణ):**



మద్నూర్ మండల కేంద్రంలోని భారతీయ బాల్ గణేష్ మండపం వద్ద ఆదివారం మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు గణేష్ విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మహా అన్నప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భారతీయ బాల్ గణేష్ నిర్వాహకులు ప్రతిరోజూ మండపం వద్ద మహా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు.

## రూల్ చేసేది వాళ్లు కావచ్చు.. రూట్ డిసైడ్ చేసేది బీఆర్ఎస్

**మాజీ సీఎం కేసీఆర్ ఆలోచనలు, ప్రజలకు ఆదర్శం: డాక్టర్ ఎం.ఏ. హకీమ్**

**పోతంగల్, సెప్టెంబర్ 20 (జనసంఘర్షణ):**



"రూల్ చేసేది వాళ్లు కావచ్చు.. కానీ రూట్ డిసైడ్ చేసేది బీఆర్ఎస్" అంటూ పోతంగల్ మండల పెద్దల బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవకుడు డాక్టర్ ఎం.ఏ. హకీమ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.ఏ. హకీమ్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన కార్యక్రమాలు, ఆయన ఆలోచనా విధానం ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం గతంలో చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు గుర్తుంచుకుంటున్నారని పేర్కొన్నారు. "ఏది చేసినా మా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆలోచనలు, ప్రజలకు చేసిన సేవలు మాకు ఆదర్శం. బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో మమేకమై ముందుకు సాగుతుంది" అని డాక్టర్ ఎం.ఏ. హకీమ్ తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, కేసీఆర్, ఎం.ఏ. హకీమ్ పేర్లతో ఉన్న నినాదాలు, సందేశాలను ఆయన అనుచరులు, అభిమానులు సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు.

# పోతంగల్‌కు గర్వకారణం.. డా. ప్రదీప్ నాగలింగప్ప జంగం స్వామికి రాష్ట్రస్థాయి వేదశాస్త్రి పురస్కారం

**వేద విద్యకు విశేష సేవలకు గుర్తింపుగా మహారాష్ట్ర రాష్ట్రస్థాయి గౌరవం.. గ్రామ ప్రజల ఆశీర్వాదమే తన విజయానికి కారణమన్న డా. ప్రదీప్**

**పోతంగల్,/ సెప్టెంబర్ 20/ (జనసంఘర్షణ):**

పోతంగల్ గ్రామానికి చెందిన డా. ప్రదీప్ నాగలింగప్ప జంగం స్వామి మహారాష్ట్ర రాష్ట్రస్థాయి వేదశాస్త్రి పురస్కారం అందుకోవడం పోతంగల్ గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. మహారాష్ట్రలోని సోలాపూర్ శివయోగి సిద్ధ రామేశ్వర వైదిక పాఠశాలలో వేద అధ్యాపకులుగా సేవలందిస్తున్న ఆయన.. వేద విద్యను భవిష్యత్ తరాలకు అందిస్తూ, పలువురు విద్యార్థులకు వేదాధ్యయనంలో మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. వేద విద్యా రంగంలో అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో లభించిన ఈ పురస్కారం పట్ల పోతంగల్ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి చెందిన వ్యక్తి వేద విద్యలో ఉన్నత స్థాయిలో గుర్తింపు పొందడం ప్రతి పోతంగల్ వాసి గర్వపడే విషయమని పేర్కొంటున్నారు.

**గ్రామ ప్రజల ఆశీర్వాదమే నా విజయానికి కారణం!**




పురస్కారం అందుకున్న సందర్భంగా డా. ప్రదీప్ నాగలింగప్ప జంగం స్వామి మాట్లాడుతూ, తనకు ఈ రాష్ట్రస్థాయి అవార్డు లభించడం వెనుక తన పోతంగల్ గ్రామ ప్రజల ఆశీర్వాదం ఎంతో ఉందని అన్నారు. తాను 10 సంవత్సరాల వయసులో ఉన్న సమయంలో గ్రామ ప్రజలు కొమరవెల్లి మల్లన్న సన్నిధిలో వేద మంత్రాలను అభ్యసించే అవకాశం కల్పించి, వేద విద్య వైపు నడిపించారని గుర్తు చేసుకున్నారు. అనంతరం వేద పండిట్ విద్యను పూర్తిచేసుకుని తన స్వగ్రామమైన పోతంగల్‌కు తిరిగి వచ్చి కొంతకాలం గ్రామంలోనే నివసించానని తెలిపారు. ఆ తర్వాత మహారాష్ట్రలోని సోలాపూర్‌కు వెళ్లి వేద అధ్యాపకుడిగా సేవలందిస్తూ, వేద విద్యను విద్యార్థులకు బోధిస్తున్నానని చెప్పారు. "ఈరోజు నాకు ఈ అవార్డు దక్కిందంటే అందుకు ప్రధాన కారణం నా పోతంగల్ గ్రామ ప్రజల ఆశీర్వాదమే. చిన్ననాటి నుంచే నన్ను ప్రోత్సహించి, వేద విద్య వైపు నడిపించిన గ్రామ ప్రజల ప్రేమ, ఆశీస్సులను నేను ఎప్పటికీ మరచిపోలేను" అని డా. ప్రదీప్ నాగలింగప్ప జంగం స్వామి పేర్కొన్నారు. గ్రామానికి ప్రత్యేక గుర్తింపు పోతంగల్ గ్రామానికి చెందిన డా. ప్రదీప్ నాగలింగప్ప జంగం స్వామి మహారాష్ట్ర రాష్ట్రస్థాయిలో వేదశాస్త్రి పురస్కారం అందుకోవడం ద్వారా తన ప్రతిభతో పాటు స్వగ్రామానికి కూడా ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని గ్రామస్థులు అభినందిస్తున్నారు. వేద విద్యను పరిరక్షిస్తూ, భావితరాలకు అందించడంలో ఆయన చేస్తున్న సేవలు మరింత కొనసాగాలని ఆకాంక్షిస్తూ డా. ప్రదీప్ నాగలింగప్ప జంగం స్వామికి గ్రామస్థులు, అభిమానులు హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. "మన పోతంగల్ గ్రామ బిడ్డకు రాష్ట్రస్థాయి పురస్కారం " --- ప్రతి పోతంగల్ వాసి గర్వపడే మహత్తర సందర్భంగా ఈ ఘనత నిలిచింది.

# తెలంగాణ చరిత్రలో అరుదైన ఫొటో.. ఒకే ఫ్రేమ్‌లో ముగ్గురు పోరాట యోధులు

**బీమిరెడ్డి నరసింహారెడ్డి, చాకలి ఐలమ్మ, మోటూరి ఉదయం.. చరిత్రను గుర్తుచేస్తున్న అరుదైన దృశ్యం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (జనసంఘర్షణ):**



తెలంగాణ చరిత్రలో కీలక పాత్ర పోషించిన ముగ్గురు ప్రముఖులు ఒకే ఫొటోలో కనిపిస్తున్న అరుదైన దృశ్యం ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. ఫొటోలో ఎడమవైపు బీమిరెడ్డి నరసింహారెడ్డి, మధ్యలో చాకలి ఐలమ్మ, కుడివైపు మోటూరి ఉదయం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. బీమిరెడ్డి నరసింహారెడ్డి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో బీమిరెడ్డి నరసింహారెడ్డి ప్రముఖ నాయకుడిగా గుర్తింపు పొందారు. నల్గొండ, సూర్యాపేట ప్రాంతాల్లో సాగిన పోరాటంలో ఆయన కీలకంగా పనిచేశారు. నిజాం పాలన, రజాకారులు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఆయన పోరాటం చరిత్రలో నమోదైంది. చాకలి ఐలమ్మ మధ్యలో కనిపిస్తున్న చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో ప్రముఖ మహిళగా గుర్తింపు పొందారు. భూమి హక్కు కోసం భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం తెలంగాణలో మహిళా ధైర్యానికి ప్రతీకగా నిలిచింది. ఆమె పోరాటం తదనంతర రైతాంగ ఉద్యమాలకు స్ఫూర్తినిచ్చిన ఘటనల్లో ఒకటిగా చరిత్రలో ప్రస్తావించబడింది. మోటూరి ఉదయం కుడివైపు ఉన్న మోటూరి ఉదయం మహిళా ఉద్యమంలో, రచనా రంగంలో పనిచేసిన ప్రముఖురాలిగా గుర్తింపు పొందారు. తెలంగాణ రైతాంగ పోరాట కాలంలో మహిళల భాగస్వామ్యంతో పాటు అనంతరం మహిళా హక్కులు, స్త్రీ విముక్తి అంశాలపై ఆమె పనిచేశారు. ఒకే ఫ్రేమ్‌లో ముగ్గురు ప్రముఖులు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఈ ఫొటో మరోసారి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం పొందుతోంది. పోరాట కాలంతో అనుబంధం ఉన్న ముగ్గురు ప్రముఖులు ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం చరిత్రాభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ ఫొటో 1980--82 ప్రాంతంలో తీసినదిగా ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఫొటో తీసిన ఖచ్చితమైన సంవత్సరం, ప్రదేశానికి సంబంధించిన నిర్ధారణ అందుబాటులో ఉన్న సమాచారంలో లేదు. అందువల్ల ఆ వివరాలను నిర్ధారిత చారిత్రక అంశంగా కాకుండా ప్రచారంలో ఉన్న సమాచారంగా మాత్రమే చూడాల్సి ఉంటుంది. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రలో తమదైన ముద్ర వేసిన ముగ్గురు ప్రముఖుల అరుదైన దృశ్యంగా ఈ ఫొటో ప్రస్తుతం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది. పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి. గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది. గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

# పాలమూరును దోచుకొని కేసీఆర్, కేటీఆర్ ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

చేసి రైతుల కడుపు కొట్టారని రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేవరకద్ర నియోజకవర్గ పరిధిలో మంత్రి వాకిటి శ్రీహరి,స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిలతో కలిసి ఆదివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. దాదాపు రూ. 200 కోట్ల వ్యయంతో చేపడుతున్న హ్యామ్ రోడ్లు,హై లెవల్ బ్రిడ్జి (హెచ్‌ఎల్బి) పనులకు శంకుస్థాపనలు, 6కోట్ల వ్యయంతో ఊక వాగుపై నిర్మించిన హై లెవల్ బ్రిడ్జ్ పనులను ప్రారంభించారు. అనంతరం మదనాపురం వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మాట్లాడారు.

దేవరకద్రలో అభివృద్ధి పనుల వివరాలు

మీనుగోనిపల్లి గ్రామంలో రూ. 158.36 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.ఊకచెట్టు వాగుపై హెచ్‌ఎల్బి నిర్మాణం: కౌకుంట్ల మండలం ఫర్దీపూర్ -- ముచ్చింతల్ గ్రామాల మధ్య ఊకచెట్టు వాగుపై రూ. 40 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న హై లెవల్ బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు.మదనాపూర్‌లోని ఊకచెట్టు వాగుపై రూ. 6 కోట్ల వ్యయంతో పూర్తయిన హై లెవల్ బ్రిడ్జిని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పట్టుబట్టి రూ. 110 కోట్లతో సాధించుకున్న కురుమూర్తి దేవాలయ ఘాట్ రోడ్డు పనులను వచ్చే జులై నాటికి పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలోనూ,విలేకరుల సమావేశంలోనూ బిఆర్ఎస్ నాయకులపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసారు. “ఓ బచ్చాగాడు, తండ్రి చాటు నాయకుడైన కేటీఆర్ నిన్న పెబ్బేరు వచ్చి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు. నేను,ముఖ్యమంత్రి కేటీఆర్ లాగా తండ్రి పేరు చెప్పుకొని ఎమ్మెల్యే కాలేదు. జూరాల, నెట్టంపాడు ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తయ్యాయి. కమిషన్ల కోసమే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి కూల్చేశారు తప్ప, పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయలేదు” అని ధ్వజమెత్తారు.తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ: ఆంధ్రలో కాంగ్రెస్ దెబ్బతింటుందని తెలిసినా విద్యార్థుల బలిదానాలు చూడలేక సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ పోరాడితే రాష్ట్రం రాలేదని, తాను పదవికి రాజీనామా చేసి పోరాడానని చెప్పారు. స్వయంగా కేసీఆర్ అసెంబ్లీలో సోనియా గాంధీని దేవత అని కొనియాడిన విషయాన్ని గుర్తుచేశారు.కృష్ణా జలాల దోపిడీకి కేసీఆర్ యే కారణం

వైఎస్ జగన్‌కు ప్రగతి భవన్‌లో బిర్యానీ తినిపించి, రాయలసీమకు 90 వేల క్యూసెక్కుల నీటిని తరలించుకుపోయేలా పోతిరెడ్డిపాడుకు అనుమతులిచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. మహబూబ్ నగర్, నల్లగొండ జిల్లాలో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు లేవు తీవ్ర కరువు పరిస్థితులు కనబడుతున్నాయన్నారు.ఎస్ ఎల్ బిసి, నాడు కాంగ్రెస్ ప్రారంభించిన ప్రాజెక్టులు 10ఏళ్లలో పూర్తి చేసి ఉంటే నేడు రైతులకు ఇంత గోస ఉండేది కాదన్నారు.అసెంబ్లీలో ఇవి అడుగుతామనే కేసీఆర్ అసెంబ్లీ కి రావడం లేదన్నారు.బిఆర్ఎస్ నాయకులు రైతుల పొలాల్లోకి పోయి మొసలి కన్నీరు కారుస్తున్నారని ధ్వజమెత్తారు.

7, 8 నెలల్లో కరివేనకు నీళ్లు.. సంక్షేమ పాలనే కాంగ్రెస్ ధ్యేయం

ఉద్దండపూర్ భూసేకరణ కోసం కలెక్టర్ ఖాతాలో రూ. 560 కోట్లు జమ చేశామని, రాబోయే 7, 8 నెలల్లో కరివేన రిజర్వాయర్‌ను నీటితో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని భరోసా ఇచ్చారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు అందిస్తున్నామని, పేద పిల్లలకు నాణ్యమైన విద్యనందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను తెస్తున్నారని కొనియాడారు. 80 వేల పుస్తకాలు చదివాననే కేసీఆర్, పేద పిల్లలకు చదువు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులు, సూపర్‌మార్కెట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తూ ఆర్థిక స్వావలంబన చేకూరుస్తున్నామని చెప్పారు.నియోజకవర్గానికి అత్యధికంగా నిధులు తెచ్చి డిగ్రీ కాలేజ్, 100 పడకల ఆసుపత్రి, కోర్టు భవనం సాధించిన స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో 50 వేల మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# గుండె పదిలంగా ఉండాలంటే..

రాత్రి నిద్రకు ముందు పాలను తాగడం అనేది చాలా మందికి ఆరోగ్యకరమైన అలవాటు. అయితే ఈ పాలకు ఖర్జూరం కలిపితే మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. పాలు, ఖర్జూరం రెండూ శరీరానికి అవసరమైన పోషకాలు కలిగి ఉంటాయి. వీటిని కలిపి తీసుకోవడం వల్ల శక్తి పెరుగుతుంది, ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఖర్జూరం సహజంగా శక్తివంతమైన పండు. దీనిలో విటమిన్ ఎా, దీ, జ లాంటి పోషకాలు, అలాగే ఐరన్, పొటాషియం, మాంగనీస్ వంటి మినరల్స్ అధికంగా ఉంటాయి. ఖర్జూరాన్ని కొంత సమయం నానబెట్టి తీసుకోవడం వల్ల ఈ పోషకాలు మరింత శక్తివంతంగా శరీరంలో చేరవచ్చు. ఇది మన రోగనిరోధక శక్తిని పెంచడంలో ఎంతో సహాయపడుతుంది. పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల ఎముకలు బలంగా మారతాయి. వయస్సు పెరిగే కొద్దీ ఎముకల బలహీనత, కీళ్ళ నొప్పులు వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తాయి. అప్పుడు ఈ పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఖర్జూరంలో ఉండే మాంగనీస్, కాల్షియం, ఫాస్ఫరస్ వంటి మూలకాలు ఎముకల పటుత్వాన్ని పెంచుతాయి. పాలు అందించే ప్రోటీన్, కాల్షియంతో కలిపి ఈ మూలకాలు ఎముకలకు కావలసిన బలాన్ని ఇస్తాయి.ఖర్జూరం, పాలు కలిసి చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. చర్మంపై ఎలర్జీలు, మంటలు, పొడిబారిన సమస్యలు ఉంటే.. ఈ పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల ఉపశమనం పొందవచ్చు. ఖర్జూరంలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.. పాలు అందించే లాక్టిక్ ఆమ్లం చర్మాన్ని శుభ్రపరుస్తుంది. ఈ రెండు కలిపి తీసుకోవడం వల్ల చర్మం మెరుస్తుంది. పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల కండరాలు బలపడతాయి. ఈ రెండింటిలో ఉండే ప్రోటీన్ శరీరానికి అవసరమైన పోషకాన్ని అందించి కండరాల పునరుద్ధరణను వేగవంతం చేస్తుంది. ముఖ్యంగా శారీరక శ్రమ చేసిన తర్వాత పాలు, ఖర్జూరం కలిపి తీసుకోవడం వల్ల శరీరం కోల్పోయిన శక్తిని తిరిగి పొందుతుంది. పాలతో ఖర్జూరం తీసుకోవడం వలన రక్తప్రసరణ మెరుగుపడుతుంది. ఇది హృదయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తప్రసరణ పెరగడంతో శరీరంలోని అన్ని అవయవాలకు ఆక్సిజన్ సమర్థంగా అందుతుంది. దీని వల్ల శక్తి స్థాయి పెరుగుతూనే.. ముఖానికి సహజమైన కాంతి కూడా వస్తుంది. ఇలా పాలతో ఖర్జూరం కలిపి తాగడం ద్వారా శరీరానికి శక్తి, ఆరోగ్యం, అందం అందుతాయి.



# పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజా నికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా, దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.



# గణేష్ నిమజ్జనాన్ని రాజకీయ ప్రచారానికి వేదికగా మార్చొద్దు

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న సందేశంపై డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ స్పందన**




**కామారెడ్డి, సెప్టెంబర్ 20 (జనసంఘర్షణ):** గణేష్ నిమజ్జనం సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు సంబంధించినదిగా పేర్కొంటూ సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న ఓ సందేశంపై కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ స్పందించారు. వినాయక నిమజ్జనం వంటి పవిత్ర కార్యక్రమాన్ని రాజకీయ ప్రచారానికి ఉపయోగించకూడదని ఆయన పేర్కొన్నారు.సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సందేశంలో ట్యాంక్‌బండ్, సచివాలయం ముందు వినాయకుడి ఊరేగింపులో కేసీఆర్ పాటలు పెట్టి డ్యాన్స్‌లు చేయాలని, వాటి వీడియోలను డిజిటల్ వింగ్‌కు పంపించాలని సూచనలు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాగే వీడియోల వ్యవధిని బట్టి నగదు, బృందాలకు మద్యం, వ్యక్తులకు బిర్యానీ ప్యాకెట్లు అందజేస్తామని పేర్కొన్నట్లు తెలిపారు.ఈ సందేశం వాస్తవమైతే, గణేష్ నిమజ్జనం వంటి భక్తి, విశ్వాసాలకు సంబంధించిన కార్యక్రమాన్ని డబ్బు, మద్యం, బిర్యానీ పేరుతో రాజకీయ ప్రచారానికి ఉపయోగించాలనే ప్రయత్నంపై ఆలోచించాల్సిన అవసరం ఉందని ఏలే మల్లికార్జున్ పేర్కొన్నారు. “వినాయకుడి ఊరేగింపులో భక్తి గీతాలు ఉండాలి.. రాజకీయ ప్రచారం కోసం ప్రలోభాలు ఉండకూడదు. యువతను డబ్బు, మద్యం పేరుతో ప్రోత్సహించడం కాకుండా సమాజం కోసం సేవ చేసే స్ఫూర్తిని పెంపొందించాలి” అని ఆయన అన్నారు.గణేష్ నిమజ్జనాన్ని రాజకీయ వేదికగా మార్చకుండా ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఆయన కోరారు. రాజకీయాలకు అనేక వేదికలు ఉన్నాయని, అయితే వినాయకుడి నిమజ్జనాన్ని రాజకీయ ప్రచారానికి వేదికగా మార్చవద్దని ఏలే మల్లికార్జున్ విజ్ఞప్తి చేశారు.గమనిక: సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సందేశంలోని ఆరోపణల స్వతంత్ర నిర్ధారణ ఈ సమాచారంలో లేదు.

# కుటుంబ కలహాలతో ముగ్గురు పిల్లలతో తల్లి అదృశ్యం

**భర్తతో గొడవ అనంతరం పుట్టింటికి వెళ్తానని చెప్పి వెళ్లి ఆచూకీ లేకుండా పోయిన మహిళ**



**కోటగిరి, సెప్టెంబర్ 20 (జనసంఘర్షణ):** కుటుంబ కలహాల నేపథ్యంలో ముగ్గురు పిల్లలతో కలిసి ఓ మహిళ అదృశ్యమైన ఘటన కోటగిరి మండలం యాద్గార్‌పూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బి. సాయిలత తన



ముగ్గురు పిల్లలు చైతన్య, చైత్ర, చైతుతో కలిసి కనిపించకుండా పోయినట్లు పోలీసులు తెలిపారు.శుక్రవారం సాయిలతకు తన భర్త ప్రశాంత్తో గొడవ జరిగినట్లు సమాచారం. అనంతరం ఎత్తొండ క్యాంప్‌లో ఉన్న తన పుట్టింటికి వెళ్తానని చెప్పి ముగ్గురు పిల్లలతో కలిసి ఇంటి నుంచి వెళ్లింది. ఆమె తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం గాలించారు.ఈ విషయాన్ని ప్రశాంత్ తన మామ లక్ష్మణ్‌కు సమాచారం అందించగా, ఆయన యాద్గార్‌పూర్ గ్రామానికి వచ్చి పరిశీలించినప్పటికీ సాయిలత, పిల్లల ఆచూకీ లభించలేదు.సాయిలత ఇంటి నుంచి వెళ్లే సమయంలో ఆకుపచ్చ రంగు పంజాబీ డ్రెస్ ధరించి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమెకు తెలుగు, కన్నడ, మరాఠీ భాషలు మాట్లాడే సామర్థ్యం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై సాయిలత తండ్రి లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. సాయిలత, ముగ్గురు పిల్లల ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పరామర్శలు

**భద్రాద్రికొత్తగూడెం జిల్లా,దుమ్ముగూడెం మండలం , సెప్టెంబర్ 20(జనసంఘర్షణ):** భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ శాశ్వత ఏఐసీసీ సభ్యులు పొదెం వీరయ్య ఆదివారం దుమ్ముగూడెం మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను, ప్రమాద బాధితుల కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.అనారోగ్యంతో ఉన్న బైరెడ్డి సీతారామరావుకు పరామర్శ,దుమ్ముగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరెడ్డి సీతారామరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పొదెం వీరయ్య నేరుగా వారి నివాసానికి వెళ్లారు. సీతారామరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మద్ది రామి రెడ్డి కుటుంబానికి పరామర్శ, ఓదార్పు,ఇటీవల జరిగిన లారీ ప్రమాదంలో అకాల మరణం చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎంపీటీసీ మద్ది రాము రెడ్డి కుటుంబాన్ని పొదెం వీరయ్య పరామర్శించారు. రామి రెడ్డి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. లారీ ప్రమాద బాధితులకు పూర్తి న్యాయం జరిగేలా చూస్తామని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ పర్యటన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక

# షుగర్ ఫ్రీ స్నాక్స్ ఆరోగ్యానికి మంచిదా?




కాలం మారుతున్న కొద్దీ మనం తినే ఆహారంలో కూడా విషపూరిత అంశాలు చేరిపోతున్నాయి. మనం రోజూ తినే ఆహారమే నేడు మనిషి ఎదుర్కొంటున్న అనేక వ్యాధులకు కారణం. మొదట్లో, చెడుకు బానిసలుగా ఉన్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవుతారు. అయితే ఇప్పుడు మనం తినే ఆహారంలో కాస్త మార్పు వచ్చినా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో షుగర్, స్థూలకాయం, క్యాన్సర్ వంటి సమస్యలు పంచదారతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వస్తాయని చెప్పారు. అందువల్ల, చాలా మంది ప్రజలు చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం , చక్కెర లేని ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని గడుపుతున్నారని అనుకుంటారు. అయితే మనం అనుకున్నట్లుగా చక్కెర రహిత ఉత్పత్తులు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా? దీని గురించి నిపుణులు ఏమంటారు? పేరు సూచించినట్లుగా, చక్కెరను ఉపయోగించకుండా చక్కెర రహిత ఉత్పత్తులు తయారు చేయబడతాయి . కానీ తీపి రుచిని అందించడానికి తక్కువ కేలరీలతో ప్రత్యామ్నాయ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. అస్పర్టమే సాధారణంగా అటువంటి చక్కెర రహిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వీటిని సాధారణంగా చూయింగ్ గమ్ , బేకింగ్ సోడాలో ఉపయోగిస్తారు. అస్పర్టమే కాకుండా, సాచరిన్ , సుక్రలోజ్ కూడా సాధారణంగా చక్కెర రహిత ఉత్పత్తులలో కనిపిస్తాయి. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే, చక్కెరను ఉపయోగించకుండా తయారు చేసే ఈ షుగర్ ఫ్రీ ఉత్పత్తుల వినియోగం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా, పోషకాహార నిపుణుడు అమిత గాద్రే ప్రకారం, చక్కెర కంటెంట్ వినియోగంతో పోలిస్తే చక్కెర లేని స్వీట్లు తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదే. ఉత్పత్తులు. కానీ షుగర్ లేదనే కారణంతో ఎక్కువగా తినడం ప్రారంభిస్తే సమస్యలు వస్తాయి. పండుగల సమయంలో తరచుగా భోజనం చేయడంలో తప్పులేదు. ప్రతిరోజూ షుగర్ ఫ్రీ ఉత్పత్తులను తీసుకోవడం ఖచ్చితంగా మంచిది కాదు. షుగర్ ఫ్రీ క్యాండీలలో కూడా మీరు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వాటిలో మీ క్యాలరీలను పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. అమిత ప్రకారం, మీరు వారానికి ఒకసారి చక్కెర లేని ఉత్పత్తిని తీసుకోవచ్చు. మిఠాయిల కోసం మార్కెట్లకు వెళ్లినప్పుడు రెండు రకాల స్వీట్లు దొరుకుతాయి. ఒకదానిలో షుగర్ వాడలేదని రాసి ఉండగా, మరో దానిలో షుగర్ ఫ్రీ అని రాసి ఉంది. మంచి ఆరోగ్యం విషయంలో దేన్ని ఎంచుకోవాలి అనే విషయంలో వినియోగదారులుగా మనం అయోమయం చెందడం సర్వసాధారణం. అయితే రెంటికి ఏమైనా తేడా ఉందా? లేక వీరిద్దరూ మిఠాయిల కోవకు చెందినవారే అనే సందేహం రావడం సహజం. వారు చక్కెరను ఉపయోగించరు లేదా చక్కెర రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఏ ఇతర ఉత్పత్తిని ఉపయోగించరు. కానీ ఆ మిఠాయిని తయారు చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలు తీపి భాగం కలిగి ఉండవచ్చు. కానీ షుగర్ ఫ్రీ ఉత్పత్తులలో చక్కెర ఉండదు. బదులుగా, అస్పర్టమే, సాచరిన్ , సుక్రలోజ్ వంటి పైన పేర్కొన్న పదార్థాలు ఉపయోగించబడతాయి. వీటిలో ఏది తినాలనేది మన ఇష్టం.

## ఉద్యోగులు చేయి, మణికట్టు నొప్పితో ఎందుకు బాధపడుతున్నారు..?



నిరంతరం కంప్యూటర్ ముందు కూర్చునే వృత్తి నిపుణులు పని చేయడం సహజం. రోజులో ఎక్కువ భాగం పనికి కేటాయించడం అనేది కొంత మందిలో ఏదో ఒక అవసరం , ఆధునిక జీవనశైలి వలె దీనిని నివారించలేము అనేది కూడా వాస్తవం. చాలా మంది పని నిపుణులు పనిలో ఎక్కువ గంటలు గడపడం వంటి అనేక కారణాల వల్ల వేళ్లు, మణికట్టు, మోచేతులు , చేతుల్లో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తారు. ఈ నొప్పిని తనిఖీ చేయకపోతే, ఇది దీర్ఘకాలిక చలనశీలత సమస్యలకు దారి తీస్తుంది. మీరు చేయగలిగే అనేక చేతి వ్యాయామాలు ఉన్నాయి, దీని కోసం డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ మీకు మార్గనిర్దేశం చేయవచ్చు. ఆఫీసుకు వెళ్లేవారిలో చేయి నొప్పికి ఆరు సాధారణ కారణాల గురించి తెలుసుకుందాం. కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు టైపింగ్, మౌస్ ఉపయోగించడం, చేతిని నిరంతరం ఎత్తడం వంటి పునరావృత కదలికలు తరచుగా జరుగుతాయి, ఇది కండరాలు, స్నాయువులు , నరాలలో మంట , మైక్రోట్రామాకు దారితీస్తుంది. ఇది సాధారణంగా మణికట్టు, మోచేతులు , భుజాలను ప్రభావితం చేస్తుంది. కీబోర్డ్ , మౌస్ ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల తరచుగా చేతులు , మణికట్టులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు తప్పు టైపింగ్ టెక్నిక్ లేదా గ్రిప్ ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం మధ్యమధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకోవడం, చేతులు, చేతులు, భుజాలను సాగదీయడం వంటి సాధారణ వ్యాయామాలు చేయవచ్చు. మీ కుర్చీ చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే లేదా మీ డెస్క్ , మానిటర్ సరిగ్గా సర్దుబాటు చేయకపోతే, అది మీ మెడ, భుజాలు , చేతుల్లో ఒత్తిడిని కలిగిస్తుంది . ఈ నొప్పి మీ మణికట్టును ప్రభావితం చేసే కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ , స్నాయువుల వాపు వంటి టెండినిటిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. మీకు సరిపోయేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. మీరు విరామం లేకుండా చాలా గంటలు పని చేస్తున్నారని గమనించండి. వ్యాయామం లేకపోవడం లేదా శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పెరిగిన పని , ఒత్తిడి తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి టెండినిటిస్ (కండరాల వాపు) వంటి పరిస్థితులను నిర్ధారించడానికి మీ వైద్యుడికి వైద్య పరీక్ష సహాయపడుతుంది , ఇవి మోచేయిని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు. ముఖ్యంగా పునరావృత కార్యకలాపాలు చేసే వ్యక్తులలో ఈ నొప్పులు సర్వసాధారణం. అలాంటి నొప్పి లేదా అసౌకర్యం ఉంటే, వైద్యుడిని చూడటం మంచిది. ఒక వ్యక్తి పేలవమైన , నిష్క్రియాత్మక జీవనశైలిని నడిపించినప్పుడు , శారీరక శ్రమలకు తక్కువ సమయం ఇచ్చినప్పుడు, వారు కండరాల నొప్పి సమస్యను అభివృద్ధి చేయవచ్చు. అదనంగా, ధూమపానం లేదా ఊబకాయం , మునుపటి గాయాలు లేదా మధుమేహం , ఆర్థరైటిస్ వంటి సమస్యలను కలిగి ఉన్న వ్యక్తులు చేతులు , చేతుల్లో నొప్పిని కలిగి ఉంటారు. దీని కోసం, క్రమం తప్పకుండా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి , మీ పని స్థలాన్ని మీకు సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోండి.

## తిప్పతీగ ఆకు తింటే తిప్పలన్నీ మాయం..



తిప్పతీగ ఆయుర్వేదంలో చాలా పురాతనమైన ఔషధ మొక్క. దీని ఆకులు, కాండం రెండూ అనేక ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఈ మొక్కలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది.1. ఎముకలు: తిప్ప తీగను ప్రధానంగా ఎముకల బలహీనత, విరుగుడు గాయాలు (ఫ్రాక్చర్) సందర్భాలలో ఉపయోగిస్తారు. ఇది ఎముక కణాలను పునరుత్పత్తి చేస్తుంది. విరిగిన ఎముకలు మళ్లీ త్వరగా కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల కండరాలను బలపరుస్తుంది.2. జీర్ణక్రియ: తిప్ప తీగ ఆకులను జీర్ణ సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తిప్ప తీగ ఆకుల ముద్దను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది.3. బరువు తగ్గడం: బచ్చలి కూరను బరువు తగ్గించే ప్రక్రియలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో ఉండే కాంపౌండ్స్ కొవ్వును కరిగించి శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. ఇది శరీరంలో జీవక్రియను పెంచుతుంది. తద్వారా క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. 4. చక్కెర నియంత్రణ: తిప్పతీగ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఈ మొక్కలోని రసాయనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అందువలన, ఇది మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుంది. 5. కీళ్లనొప్పులు: తిప్ప తీగలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు వంటి వ్యాధుల నివారణలో ఈ మొక్కను ఉపయోగించడం వల్ల శరీరంలోని కీళ్లలో మంట మరియు నొప్పులు తగ్గుతాయి. జాయింట్ సెన్సిటివిటీని తగ్గించడం ద్వారా జాయింట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. 6. చర్మ సమస్యలు: తిప్ప తీగ ఆకులు చర్మ సమస్యలకు ఉపయోగపడతాయి. ఇందులోని క్రిమినా శక లక్షణాలు కోతలు, కాలిన గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్ల వంటి చర్మ సమస్యలను నివారిస్తాయి. ఆకును రసాన్ని తీసుకుని చర్మానికి రాసుకుంటే చర్మంపై జిడ్డు, మొటిమలు తగ్గుతాయి.

## ఈ టీలు తాగితే చాలు.. బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం ఖాయం!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలామంది అధిక బరువు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. వీటి కారణంగా చాలామంది వారి సొంత పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.కొన్ని కొన్ని సార్లు ఈ బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీ షేమింగ్ కామెంట్స్ ని కూడా ఎదుర్కోవాల్సి వస్తూ ఉంటుంది. అయితే ఈ బెల్లీ ఫ్యాట్ ని కరిగించుకోవడం కోసం కొన్ని రకాల టీలు బాగా ఉపయోగపడతాయి అని చెబుతున్నారు. ఇంతకీ ఆ టీ లు ఏవి అన్న విషయానికి వస్తే.. బరువు తగ్గడానికి ఉపయోగించే టీలను స్లిమ్మింగ్ టీలు అని పిలుస్తారు. ఈ స్లిమ్మింగ్ టీకి దాని ప్రభావాన్ని అందించే రెండు ప్రాథమిక పదార్థాలు కెఫిన్ , పాలీఫెనాల్స్. అదనపు ట్రైగ్లిజరైడ్‌లను కరిగించే నిర్దిష్ట ఎంజైమ్‌ను ప్రేరేపించడం ద్వారా, పాలీఫెనాల్స్ భాగం శరీరంలో అధిక ట్రైగ్లిజరైడ్ ఏర్పడే ప్రమాదాన్ని తొలగిస్తుందట. అలాగే శరీరంలో కొవ్వును సైతం కరిగిస్తుందని చెబుతున్నారు. కాగా స్లిమ్మింగ్ టీ తాగడం వల్ల జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుందట. ఇది శరీరంలో కొవ్వును చాలా తొందరగా కరిగిస్తుందని, ఇది వినియోగించే కేలరీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను కొవ్వుగా మార్చకుండా శరీరాన్ని నిరోధిస్తుందట. ఇది శరీరంలో ని కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుందని, మీరు బరువు తగ్గడానికి కొన్ని సులభమైన కార్యకలాపాలతో స్లిమ్మింగ్ టీని కూడా తాగేస్తే, సులభంగా బరువు తగ్గవచ్చని చెబుతున్నారు వైద్యులు. బయట మార్కెట్లో మనకు అనేక రకాల స్లిమ్మింగ్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిని తాగడం వల్ల ఈజీగా మీరు అధిక బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ ని కూడా కరిగించుకోవచ్చు.

## ఈ ఫేస్ ప్యాక్ ట్రై చేస్తే చాలు.. నిముషాల్లో స్కిన్ మెరిసిపోవాల్సిందే!

చాలామంది స్త్రీ పురుషులు అందంగా కనిపించడం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తూ ఉంటారు. బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, రకరకాల బ్యూటీ ప్రోడక్టులు ఉపయోగిస్తూ ఉంటారు. ఇంకొందరు సహజంగా కనిపించే అందం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. కొందరు ఫంక్షన్ల కోసం నిమిషాల్లోనే మెరిసిపోయే స్కిన్ కావాలని కోరుకుంటూ ఉంటారు. మరి అలాంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ ప్యాక్ ట్రై చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అందులో మొదటిది శనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఈ ప్యాక్ చేయడానికి మీరు రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. పేస్ట్ చేయడానికి పాలు లేదా రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత శు భ్రం చేస్తే సరిపోతుందట. మరొక రెమిడీ విషయానికి వస్తే.. బంగాళదుంప అలోవెరా, శెనగపిండి ఫేస్ ప్యాక్.. అయితే ఈ ప్యాక్ చేయడానికి బంగాళదుంప గుజ్జు, అలోవెరా జెల్ , రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండిని కలపాలి. మీరు పేస్ట్ చేయడానికి నీటిని ఉపయోగించవచ్చు. ఈ ఐశ్ ఫేస్ ప్యాక్‌ని అప్లై చేసి, మీ చర్మంపై 10 నిమిషాల పాటు ఉంచి, తర్వాత శుభ్రం చేయవచ్చని చెబుతున్నారు. మరో ఫేస్ ప్యాక్ విషయానికి వస్తే.. నిమ్మకాయ టమాటో ఫేస్ ప్యాక్ తో ఇన్స్టాంట్ అందాన్ని పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయానికి వస్తే.. ఈ ప్యాక్ కోసం, టొమాటో గుజ్జును తీసుకొని, ఒక టీస్పూన్ నిమ్మరసం జోడించాలి. అలా అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. మెరిసే చర్మం సొంతం కావాలి అనుకున్న వారు కాఫీ పాలు ప్యాక్ ట్రై చేస్తే చాలు. అందుకోసం ఈ రెండు పదార్థాలను 2:1 నిష్పత్తిలో కలిపి, మీ ముఖం మీద అప్లై చేయాలి. పాలలోని లక్షణాలు మీ చర్మానికి స్థితిస్థాపకతను నిర్ధారిస్తాయి. ఇది ముఖంపై ముడతలను తగ్గించడంతో పాటు, ముఖం మెరిసిపోయేలా చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.



## అందం కోసం విలువైన రహస్యం పటిక

పటిక అనేది బహుముఖ సహజ నివారణ. పటికను మీరు సాధారణంగా కొన్ని షాపుల్లో చూసే ఉంటారు. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలిగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది.



పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది. పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది. పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co